FLASH INDIA NEWS
ప్రతిక్షణం.. ప్రజలకోసం...

www.flashindianews.com

# ఫ్లాష్ ఇండియా

తెలుగు దినపత్రిక

FLASH INDIA TELUGU DAILY

RNI NO.APTEL/2010/33229

**విలేకరులు కావలెను**

18 సం॥ లుగా వెలువడుతున్న "ఫ్లాష్ ఇండియా" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు,నియోజకవర్గాల, మరియు మండలాల వారీగా విలేకరులు కావలెను..

సెల్ నెంబర్: 9951494039

సంపుటి : 17 | సంచిక : 154 | బుధవారం 22.07.2026 | ఎడిటర్ : కొమరాజు శ్రీనివాసులు | పేజీలు : 08 | వెల రూ : 2/-

## ప్రధాని మోడీ సీరియస్ వార్నింగ్

"నీట్ పేపర్ లీక్ 'ఘోర పాపం'.. కఠిన శిక్ష తప్పదు"..

13 మంది అరెస్ట్..

కఠిన చర్యలు తప్పవు



- లీకేజీల నివారణకు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి
- పరీక్షల భద్రత మరింత బలోపేతం చేయాలి
- నీట్ లీక్‌పై ప్రధాని కీలక వ్యాఖ్యలు
- పరీక్షల్లో అవకతవకలు సహించేది లేదు
- లీకేజీ తర్వాత మళ్లీ పరీక్షలు నిర్వహించాం
- నీట్ లీక్ కేసులో దర్యాప్తు వేగవంతం

03

## విద్యార్థులపై దాడి అమానుషం

విద్యార్థులపై దాడి అమానుషం

విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వం స్పందించాలి

- విద్యార్థులపై పోలీసు చర్య ఖండించిన రాహుల్
- మోదీ మౌనం వీడాలని రాహుల్ డిమాండ్
- విద్యార్థులకు ప్రధాని క్షమాపణ చెప్పాలి
- గాయపడిన విద్యార్థులను పరామర్శించనున్న రాహుల్
- పోలీసు లాఠీచార్జిపై కాంగ్రెస్ ఆగ్రహం
- విద్యార్థుల గొంతు అణచివేత సహించం

03






# తెలంగాణలో డ్రౌట్ అలర్ట్..!

## తాగునీటికి అత్యంత ప్రాధాన్యం

దేవాదులపై సమన్వయంతో చర్యలు

ప్రభుత్వం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది

- ఎల్‌నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ
- వర్షాభావానికి ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు
- రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని సూచన
- వరి స్థానంలో తక్కువ నీటి పంటలను ప్రోత్సహించాలి
- ఎల్‌నీనో ప్రభావంపై జిల్లాల వారీగా ప్రత్యేక పర్యవేక్షణ
- దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపాలని ఆదేశాలు
- తాగునీటి సరఫరాకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- వర్షాభావ పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది
- కేంద్రానికి సమగ్ర నివేదిక పంపనున్న రాష్ట్ర ప్రభుత్వం
- వ్యవసాయంపై ఎల్‌నీనో ప్రభావానికి ముందస్తు ప్రణాళికలు
- పశువులకు నీరు, పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు
- భూగర్భ జలాల పరిస్థితిపై ప్రత్యేక సమీక్ష నిర్వహణ
- రైతులకు లెమన్ గ్రాస్ సాగును ప్రోత్సహించాలి

02

**హనుమకొండ,ఫ్లాష్ ఇండియా :**
రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార �, పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, తెలంగాణ శాసనసభ డిప్యూటి స్పీకర్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవ రెడ్డి, కడియం శ్రీహరి, కె.ఆర్. నాగరాజు, డా. మురళి నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

- దేవాదుల మోటార్ల నిర్వహణలో ప్రభుత్వం విఫలం
- రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది
- పది మోటార్లు నడపలేని కాంగ్రెస్ ప్రభుత్వం
- దేవాదులపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- నీళ్ల ఎత్తిపోతల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం

03



## యువతను మోసం చేసిన కాంగ్రెస్

- తెలంగాణలో కాంగ్రెస్‌ను తరిమికొడతారు
- యువత తిరగబడితే కాంగ్రెస్‌కు చుక్కెదురు
- రైతులు, యువత కలిసి పోరాడాలి
- ప్రకృతి కాదు.. ప్రభుత్వ కరువు
- రైతుల కష్టాలకు కాంగ్రెస్ కారణం
- రైతుల మరణాలపై ప్రభుత్వం మౌనం
- బాధిత రైతు కుటుంబాలకు సాయం లేదు

03



## కాంగ్రెస్ కొత్త నాటకం

- ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ కొత్త నాటకం
- ఇందిరమ్మ ఇండ్లకు రూ.10 వేల డిపాజిట్
- పేదల నుంచి డిపాజిట్ వసూలు అన్యాయం
- జీహెచ్‌ఎంసీ ఎన్నికల స్టంట్
- ఇందిరమ్మ ఇండ్లపై బీజేపీ విమర్శలు
- లక్షల దరఖాస్తులు.. వేలకే ఇండ్లు

03



# తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళిక



### రైతుల నష్టాల నివారణే లక్ష్యం

ఎల్ నినో సవాళ్లకు తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళిక

- ఎల్ నినోకు తెలంగాణ ముందస్తు సంసిద్ధత
- వాతావరణ మార్పులకు ప్రభుత్వం అప్రమత్తం
- రైతులకు ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం
- తాగునీటిపై ప్రత్యేక కార్యాచరణ సిద్ధం
- విద్యుత్ డిమాండ్‌కు సమగ్ర ప్రణాళిక
- సోలార్ విద్యుత్ వినియోగంపై దృష్టి
- ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యం
- ప్రతి గ్రామం ముందస్తు సంసిద్ధం కావాలి

03

"కేవలం పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, ఎల్ నినో ప్రభావంపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. సమస్య తీవ్రతను ముందే గ్రహిస్తే ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం సొంతంగా సరైన ప్రణాళికలు వేసుకోగలుగుతుంది." అని అన్నారు. వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న భూమధ్యరేఖా పసిఫిక్ మహాసముద్రంలో జరిగే ఉష్ణోగ్రతల మార్పులు



## పార్లమెంట్ దగ్గర హైటెన్షన్..

- ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా డిమాండ్
- సీజేపీ ఆందోళన రెండోరోజూ కొనసాగింపు
- పార్లమెంట్ ముట్టడికి మరోసారి యత్నం
- జంతర్ మంతర్‌లో యువత నిరసనలు
- గాయపడిన విద్యార్థులకు అభిజిత్ పరామర్శ
- రాజీనామా వరకు పోరాటం కొనసాగుతుంది
- జంతర్ మంతర్‌లో ఉద్రిక్త పరిస్థితులు

02

## నేత్రపర్వంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం..

- లక్షలాది భక్తులతో ఎల్లమ్మ ఆలయం కిటకిట
- ఆషాఢ తొలి మంగళవారం దివ్య కళ్యాణం
- ఎల్లమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు
- భక్తులకు విస్తృత ఏర్పాట్లు పూర్తి
- మూడు రోజులపాటు ఎల్లమ్మ ఉత్సవాలు

02



## ఆత్మహత్యాయత్నమంతా ఓ నాటకం



- ట్రైనీ ఐపీఎస్ కేసులో ఊహించని ట్విస్ట్
- ఉదయ్ కృష్ణారెడ్డి సూసైడ్ అటెంప్ట్ కాదని తేలింది
- మద్యం మత్తుతోనే స్పృహ కోల్పోయిన ఐపీఎస్
- సూసైడ్ డ్రామాపై పోలీసుల అనుమానం
- రక్తంలో విషపదార్థాలు లేవని వైద్యుల నిర్ధారణ
- మందు మత్తులో రాసిన సూసైడ్ నోట్?
- ఉదయ్ కృష్ణారెడ్డిపై పోలీసుల దర్యాప్తు వేగం
- ఆత్మహత్యాయత్నం వార్తలకు వైద్యుల చెక్
- మద్యం సేవించడంతోనే అపస్మారక స్థితి
- శానిటైజర్ తాగలేదని వైద్యుల స్పష్టీకరణ
- కేసును మళ్లించే ప్రయత్నమా?

05

# పార్లమెంట్ దగ్గర హైటెన్షన్..

## మరోసారి పార్లమెంట్ ముట్టడికి సీజేపీ యత్నం!

**న్యూఢిల్లీ:** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేందర్ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆదోళన మంగళవారం సైతం కొనసాగుతోంది. నిన్న సీజేపీ ఇచ్చిన చలో పార్లమంట్ పిలుపు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసినా ఆందోళన కారులు వెనక్కి తగ్గడం లేదు. ఇవాళ మరోసారి పార్లమెంట్ ముట్టడికీ సేజేపీ ప్రయత్నించింది. పార్లమెంట్ వైపు వెళ్తున్న నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిన్న పోలీసులు జరిపిన లాఠీచార్జిలో గాయపడిన యువతను ఇవాళ సీజేపీ నేతలు జంతర్ మంతర్ వద్దకు తీసుకువచ్చారు. గాయపడిన వారిని సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే పరామర్శించారు. నిన్న ఉద్రిక్తతల నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసన స్థలాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే వాటిని పట్టించుకోని యువత ఇవాళ మరోసారి జంతర్ మంతర్ వద్దకు భారీగా చేరుకుంటున్నారు. ఓ వైపు పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ సీజేపీ ఆందోళనల పట్ల అప్రమత్తంగా ఉన్న పోలీసులు జంతర్ మంతర్ వద్ద భారీగా మోహరించారు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేసేవరకు నిరసన ఆగదని సీజేపీ మరోసారి స్పష్టం చేసింది.

**కొనసాగుతున్న వాంగ్ చుక్ నిరాహార దీక్ష:**

నిన్న ఆందోళనకారులపై పోలీసులు దాడి చర్య తర్వాత సోనమ్ వాంగ్ చుక్ తన ఉపవాస విరమణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే తెలిపారు. ఇవాళ జంతర్ మంతర్ వద్ద మీడియాతో మాట్లాడిన దీప్కే.. సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యం చాలా క్షీణించిందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే అవయవాలు దెప్పతినే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు. దాంతో దీక్ష విరమించేందుకు తాము తీవ్రంగా ప్రయత్నిచామని ఈ క్రమంలో మూడు షరతులను నెరవేరిస్తే దీక్ష విరమించేందుకు సోనమ్ వాంగ్ చుక్ సిద్ధమయ్యారు. కానీ నిన్న యువతపై పోలీసుల క్రూరమైన దాడి చూశాక సోనమ్ వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను ఆపాలనుకున్న నిర్ణయాన్ని విరమించుకుని దీక్ష కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

**కోచింగ్ సెంటర్లపై ఆగ్రహం:**

ఇదిలా ఉంటే విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలపని కోచింగ్ సెంటర్లు, టీచర్లను బహిష్కరించాలని కాక్రోచ్ జనతా పార్టీ ఎక్స్ ఖాతాలో కోరింది. విద్యార్థులకు మద్దతుగా నిలవని ప్రతి ఉపాధ్యాయుడిని బహిష్కరించాలని పిలుపునిచ్చింది. అనేక మంది నీట్ విద్యార్థులు కోచింగ్ సెంటర్లలో చేరారు. దీంతో కోచింగ్ సెంటర్లకు కేవలం ఈ దేశంలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేయడమే కావాలా? వారి భవిష్యత్ అక్కర్లేదా? విద్యార్థుల పోరాటం మీపోరాటం కాదా అని ప్రశ్నించింది.

# తెలంగాణలో డ్రౌట్ అలర్ట్..!

**హనుమకొండ,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా డ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవ రెడ్డి, కడియం శ్రీహరి, కె.ఆర్. నాగరాజు, డా. మురళి నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్‌నీనో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాభావ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను నియమించినట్లు తెలిపారు. వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారని చెప్పారు. సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి అవసరమైన సహాయం కోరనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కోతుల బెడద నివారణ చర్యలపైనా రైతులకు సూచనలు ఇవ్వాలని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఏదైనా లోపం తలెత్తితే 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాదుల ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. దేవాదుల, సాగునీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ సమన్వయాన్ని ములుగు జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

**వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను సన్నద్ధం చేయాలి**

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాల నేపథ్యంలో రైతులకు తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా లెమన్ గ్రాస్ వంటి ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో పశుసంవర్ధక రంగానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి అవసరాలకు సరిపడా నీటి లభ్యతపై వెంటనే సమగ్ర నివేదికలు సిద్ధం చేసి అందించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పైస్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టడం ద్వారానే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడగలమని మంత్రి అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సామాజిక బాధ్యతతో పనిచేస్తే వర్షాభావ పరిస్థితులను విజయవంతంగా అధిగమించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# నేత్రపర్వంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :**

హైదరాబాద్‌లోని ప్రసిద్ధ "బల్కంపేట ఎల్లమ్మ తల్లి" వార్షిక కళ్యాణ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఆషాఢ మాసం తొలి మంగళవారం నిర్వహించే ఈ పవిత్ర వేడుకకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయం, కళ్యాణ మండపాన్ని సుందరంగా అలంకరించగా.. ప్రభుత్వం, దేవాదాయ శాఖ, ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉదయం 3 గంటల నుంచే అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులను ఆలయంలోకి అనుమతించారు. ఉదయం 10 గంటలకు కళ్యాణ మహోత్సవం ప్రారంభం కాగా.. మధ్యాహ్నం 11.59 గంటలకు అమ్మవారి దివ్య కళ్యాణం ముహూర్తం నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఆమెకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి సతీమణి, కుమార్తె హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కూడా కళ్యాణ మహోత్సవానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. సోమవారం పెళ్లికూతురు, ఎదుర్కోలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా.. మంగళవారం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. బుధవారం రథోత్సవం వైభవంగా జరగనుంది. లక్షలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. సాధారణ భక్తులతో పాటు వీఐపీల కోసం ప్రత్యేక ప్రవేశ మార్గాలు కల్పించారు. మెత్తం 7 క్యూలైన్లు ఏర్పాటు చేయగా, కళ్యాణాన్ని ప్రతి భక్తుడు వీక్షించేలా భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. అలాగే భక్తులకు నిరంతరం అన్నదానం నిర్వహిస్తున్నారు. తాగునీటి శిబిరాలు, 6 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. జోగినీలు, శివశక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి వారికి మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక దర్శన సమయం కేటాయించారు. గత ఏడాది కళ్యాణ మహోత్సవానికి సుమారు 7 లక్షల మంది భక్తులు హాజరుకాగా.. ఈసారి అంతకంటే ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో దాదాపు 700 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రత కోసం 36 రెగ్యులర్ సీసీ కెమెరాలతో పాటు 130 అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక డైవర్షన్లు అమలు చేస్తూ.. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు కళ్యాణ మహోత్సవం కోసం 150 ప్రత్యేక పాసులను జారీ చేశారు. ఒక్కో పాస్ ధర రూ.3,000గా నిర్ణయించగా.. ప్రత్యేక వీఐపీ పాసులను రూ.8,000కు అందుబాటులో ఉంచారు. మొత్తం మీద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వం, ఆలయ యాజమాన్యం భారీ ఏర్పాట్లు చేసింది.



# రాహుల్ ధర్నాకు మద్దతుగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఢిల్లీ ఆందోళనలు, నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ అగ్రనేతలు మెరుపు ధర్నాకు దిగడంపై ఇవాళ ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఓ పోస్టు చేసిన ఆయన.. యువతపై పోలీసులు చర్యలకు నిరసనగా భారత భవిష్యత్ ఆశాకిరణం రాహుల్ గాంధీ నిరసన చేపట్టారని చెప్పారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్న యువతకు ధైర్యం చెబుతూ, వారికి సంపూర్ణ మద్దతు అందిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ హస్తం యువతకు తోడుగా ఉందని రాసుకొచ్చారు.

**రాహుల్ గాంధీ వర్సెస్ సెంట్రల్:**

ఇదిలా ఉంటే మోడీ నివాసం ముందు కాంగ్రెస్ మెరుపు ధర్నా చర్చనీయాశంగా మారింది. ఇప్పటికే కేంద్ర మంత్రి జిదేంద్ర సింగ్ రాహుల్ గాంధీతో చర్చించగా కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రి ముందు కీలక డిమాండ్లు ఉంచింది. ఆ డిమాండ్లపై అమిత్ షాతో చర్చించిన జిదేంద్ర సింగ్ మరోసారి రాహుల్ గాంధీతో చర్చలు జరపబోతున్నట్లు తెలుస్తోంది. తాజా పరిణామాలతో జాతీయ రాజకీయం ఒక్కసారిగా రాహుల్ గాంధీ వర్సెస్ కేంద్ర ప్రభుత్వంగా మారిపోయింది.

# తెలంగాణ ఎకో టూరిజం బూస్ట్.. కొత్త మాస్టర్ ప్లాన్.!



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో పర్యావరణ పర్యాటక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధికి అత్యంత సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులతో పాటు కిన్నెరసాని, నల్లమల, భద్రాచలం, ఆదిలాబాద్, ములుగు వంటి దట్టమైన అటవీ, సహజ సౌందర్య ప్రాంతాల్లో పర్యాటకరంగాన్ని విస్తరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు. ఎకో టూరిజం ప్రాజెక్టుల ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్ర పర్యాటక ఆదాయాన్ని , మొత్తం జీడీపీ ని గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను నూరు శాతం సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అలాగే పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో పెట్టుబడులను ఆకర్షించి కొత్త ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సీఎస్ సూచించారు. తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లు రెండూ పూర్తి సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ, అనంతగిరి, వికారాబాద్ తదితర కీలక ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యతకు, ప్రకృతి పరిరక్షణకు ఎలాంటి భంగం కలగకుండా అత్యుత్తమ స్థాయి పర్యాటక వసతులను అభివృద్ధి చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.




ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి
7730032999
flashindiadaily@gmail.com

# కాంగ్రెస్ కొత్త నాటకం

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** జీహెచ్ఎంసీ ఎన్నికల కోసం క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ కొత్త నాటకానికి తెరలేపిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. కాంగ్రెస్ మంత్రులు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుకు రూ.100, ఈఎండీ పేరుతో రూ.10,000 డిపాజిట్ వసూలు చేస్తున్నారని ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పేరుతో రూ.32 వేల చొప్పున డిపాజిట్లు తీసుకున్న విధానాన్ని గుర్తు చేస్తోందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.1,000 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఇల్లు లేని పేదల కోసమే పథకం అంటూనే, అదే పేదవాడి నుంచి ముందుగా రూ.10,000 తీసుకోవడం అన్యాయం అన్నారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... దరఖాస్తు దారుల నుంచి డబ్బులు తీసుకున్నాక నిజంగా ఇండ్లు ఇస్తారా లేదా అన్నది సందేహమేనని, రాజీవ్ స్వగృహ పేరుతో రాజశేఖర్ రెడ్డి హయాంలో కట్టిన ఇళ్లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు.

**లక్షల్లో అర్హులు వేలలో ప్లాట్లు:**

24 నియోజకవర్గాల్లో లక్షల మంది అర్హులు ఉంటే ప్రభుత్వం కేవలం 7,680 ప్లాట్లు మాత్రమే ఇస్తామని చెబుతోందని దరఖాస్తులు చేసుకునేది లక్షల మంది అయితే ఇండ్లు దక్కబోయేది కొద్దిమందికేనన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే నిర్మించిన అనేక పేదల ఇండ్లు ఖాళీగానే ఉన్నాయన్నారు. జవహర్‌నగర్‌లో 20 అంతస్తుల భవనాల్లో వందలాది ఫ్లాట్లు నిర్మించినా ఇప్పటివరకు పేదలకు కేటాయించలేదని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఇదే నిర్లక్ష్యం కొనసాగిందన్నారు. రాజీవ్ స్వగృహ ఇండ్లపై సీబీసీఐడీ విచారణ చేస్తామని గత ప్రభుత్వం చెప్పినా ఇంతవరకు అమలు కాలేదని పేదలకు ఇళ్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ సర్కారు అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొద్దిమందికి ఇచ్చి ప్రచారం చేసుకోవడం సరైన విధానం కాదన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇస్తున్న నిధులు, సబ్సిడీలను కూడా ఈ ఇండ్ల నిర్మాణంలో వినియోగించుకుంటున్నారని చెప్పారు.

**క్యూర్ చట్టంతో ప్రజలపై అదనపు భారం:**

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ కోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) చట్టాన్ని తీసుకొచ్చిందని 1955 చట్టంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పులు తీసుకొస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ క్యూర్ చట్టంలోని కీలక నిబంధనలపైనే మా అభ్యంతరం ఉందని ఈ విషయాన్ని బీజేపీ అసెంబ్లీలో స్పష్టంగా వెల్లడిస్తామన్నారు. ఈ చట్టంతో పేదలు, మధ్యతరగతి ప్రజలపై ట్యాక్స్ ల భారం పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రజల అభిప్రాయాలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల సూచనలు తీసుకున్న తర్వాతే ఈ చట్టాన్ని తీసుకురావాలన్నారు. ప్రతి సంవత్సరం 5 శాతం వరకు టాక్స్ పెరిగే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ వాల్యూ ఆధారంగా ట్యాక్స్ నిర్ణయించడం సరికాదన్నారు. యూనిఫార్మిటీ లేకుండా ట్యాక్స్ దోపిడీ జరిగే ప్రమాదం ఉందని వాటర్, సివరేజ్ సేవలను విడదీసి వేర్వేరు ట్యాక్సులు విధించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. దీంతో ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఇది సరైన చట్టం కాదని ఈ చట్టంపై ఎవరితోనూ ప్రభుత్వం చర్చించలేదన్నారు.

# తెలంగాణ సర్కార్ పక్కా ప్రణాళిక

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :**

ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో చోటుచేసుకుంటున్న 'ఎల్ నినో' వంటి మార్పులు రాష్ట్ర ప్రజలపై, ముఖ్యంగా వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ప్రభావం చూపకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం దూరదృష్టితో పక్కా ప్రణాళికలు రూపొందిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతల పెరుగుదల నుంచి తెలంగాణ సంసిద్ధత వరకు" అనే అంశంపై రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సుకు ఆయన రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,"కేవలం పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, ఎల్ నినో ప్రభావంపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. సమస్య తీవ్రతను ముందే గ్రహిస్తే ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం సొంతంగా సరైన ప్రణాళికలు వేసుకోగలుగుతుంది." అని అన్నారు. వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న భూమధ్యరేఖా పసిఫిక్ మహాసముద్రంలో జరిగే ఉష్ణోగ్రతల మార్పులు తెలంగాణలోని చెరువులు, వాగులు, గ్రామాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో శాస్త్రవేత్తల ద్వారా విశ్లేషింపజేసి, సమర్థవంతమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తాగునీరు, సాగునీటితో పాటు పశువులు, పక్షులు మరియు అడవి జంతువుల నీటి, ఆహార అవసరాలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. వ్యక్తిగత, కుటుంబ, గ్రామ, మండల మరియు జిల్లా స్థాయిల్లో ఎవరికి వారు సంసిద్ధమయ్యేలా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనా రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు నిపుణుల సూచనల మేరకు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ సమాచారాన్ని ప్రత్యక్ష ప్రసారాల ( ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ తీసుకెళ్లడంలో టీవీ ఛానెళ్లు తమ సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నాయని అభినందించారు. మన జీవన విధానంలో విద్యుత్ అత్యంత ప్రధానమైనదని, ఎల్ నినో వల్ల పెరిగిన డిమాండ్‌ను తట్టుకునేందుకు ప్రభుత్వం అత్యంత సమర్థవంతమైన 'ఎనర్జీ మేనేజ్‌మెంట్' అమలు చేస్తోందని వివరించారు. పగటి పూట విరివిగా, తక్కువ ధరకు లభించే సౌర విద్యుత్‌ను (సోలార్ పవర్) గరిష్టంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలపై, ప్రభుత్వంపై పడే ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. సోలార్ సమయాన్ని సమర్థవంతంగా వాడుకుంటూ, తదుపరి అవసరాలకు థర్మల్ విద్యుత్‌ను క్రమబద్ధంగా వినియోగించడం ద్వారా గ్రిడ్ స్థిరత్వాన్ని కాపాడుతున్నామని స్పష్టం చేశారు. వర్షాకాలంలోనూ 'వేసవి' స్థాయి డిమాండ్ ఉష్ణోగ్రతలు పెరగడంతో పగలు, రాత్రి అనే తేడా లేక ఫ్యాన్లు, ఏసీలు, లైట్లు, బోర్‌వెల్స్ మరియు లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్ల వాడకం భారీగా పెరిగిందన్నారు. సాధారణంగా వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుంది, కానీ ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో ప్రస్తుత డిమాండ్ ఏప్రిల్ (వేసవి) నాటి గరిష్ట (పీక్) స్థాయికి చేరుకుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సీజన్లకు అనుగుణంగా విద్యుత్ వినియోగంలో మార్పులు వస్తున్నాయని, పెరిగిన అవసరాలకు తగ్గట్టుగా ఎనర్జీ ప్లానింగ్ రూపొందించుకోవడంలో తెలంగాణ ముందుంటుందని తెలిపారు. ఏసీలు, ఫ్యాన్లు, మోటార్ల వాడకంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. సమాజంలో చైతన్యం తీసుకురావడానికి విషయ నిపుణులను ఆహ్వానించి ఈ సదస్సును ఏర్పాటు చేసిన ప్లానింగ్ శాఖను ఉప ముఖ్యమంత్రి అభినందించారు. వ్యవసాయ, విద్యుత్, సాగునీటి భూగర్భ జల శాఖలతో పాటు అనుబంధ శాఖలన్నింటినీ సమన్వయం చేసుకుని సదస్సును నిర్వహించడం ప్రణాళికా శాఖ ప్రతిభకు, సామాజిక బాధ్యతకు నిదర్శనమని కొనియాడారు. ఇటువంటి అవగాహన సదస్సులను భవిష్యత్తులో జిల్లాల వారీగా కూడా నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేస్తూ పూర్తి స్థాయి చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పాలనాధికారులు తమ విధులతో పాటు సమాజానికి మేలు చేసే ఇటువంటి అంశాలలో ప్రజలను చైతన్యవంతం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్లానింగ్ సెక్రెటరీ గౌరవ ఉప్పల్, ఐఏఎస్ అధికారులు దివ్య దేవరాజన్, గోపి, జితేష్ వి పాటిల్ ప్లానింగ్ డైరెక్టర్ రూఫోస్ దత్తం తదితరులు పాల్గొన్నారు.

# యువతను మోసం చేసిన కాంగ్రెస్

**మంచిర్యాల,ఫ్లాష్ ఇండియా :** యువత చేతిలో ఢిల్లీలో కేంద్రానికి పట్టిన గతే తెలంగాణలో కాంగ్రెస్‌కు పడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువతను మోసం చేసిన కాంగ్రెస్‌ను తెలంగాణలోనూ తరిమికొడతారని అన్నారు. తెలంగాణ యువత తిరగబడితే ఒక్క కాంగ్రెస్ నాయకుడు బయటకి రాలేడని హెచ్చరించారు. తెలంగాణ రైతన్నలు యువతరం కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తన్ని తరుముతారని అన్నారు. కాంగ్రెస్‌ను తన్ని తరిమితేనే రైతు ప్రభుత్వం కేసీఆర్ ఆధ్వర్యంలో తిరిగివస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తెచ్చిన కరువుతో రైతాంగం అష్టకష్టాలు పడుతోందని కేటీఆర్ విమర్శించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన కరువని ఆరోపించారు. ప్రభుత్వం పంటలు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో కొనుగోలు కేంద్రాల వద్ద నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారని, అయినా ప్రభుత్వం కనీసం స్పందించలేదని మండిపడ్డారు. రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ ఎనిమిది గంటలపాటు ధర్నా చేసినా ప్రభుత్వం మనసు కరగలేదన్నారు. రెండున్నర నెలలు గడిచినా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం అందలేదని విమర్శించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ తరఫున మరణించిన నలుగురు రైతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబీమా పథకం ద్వారా కూడా ఒక్కో రైతు కుటుంబానికి రూ. 5 లక్షలు అందాయని గుర్తుచేశారు. నలుగురు రైతులు చనిపోయినా రేవంత్ రెడ్డికి చీమ కుట్టినట్లైనా లేదని తీవ్ర విమర్శలు చేశారు. షాపుల్లో దొరికే యూరియాను యాప్ ద్వారా మాత్రమే ఇస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఓటేసిన పాపానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు



కాటేస్తోందని మండిపడ్డారు. నాలుగు విడతల రైతుబంధు నిధులను కూడా ఎగ్గొట్టి రైతులను మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదేనని అన్నారు. కరువుకు శాశ్వత పరిష్కారమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. గోదావరిలో సమృద్ధిగా నీళ్లు ఉన్నప్పటికీ వాటిని ఎత్తిపోసే చర్యలు ప్రభుత్వం చేపట్టడం లేదన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి కావాలనే కాళేశ్వరాన్ని వినియోగించకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లు వృథాగా సముద్రంలో కలుస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.



# విద్యార్థులపై దాడి అమానుషం

**న్యూ ఢిల్లీ :** ఢిల్లీలో సీజేపీ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను కాంగ్రెస్ అగ్రనాయకుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖండించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. పోలీసుల లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగంలో గాయపడిన విద్యార్థులను రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ కలిసి పరామర్శించనున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, విద్యార్థులపై జరిగిన పోలీసు చర్య గురించి ప్రధాని మోదీ ఇప్పటివరకు స్పందించకపోవడం ఆశ్చర్యకరమన్నారు. విద్యార్థులపై జరిగిన ఘటనకు ప్రధాని క్షమాపణ చెప్పాలని, ఇలాంటి చర్యలు వెంటనే ఆగాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు రాహుల్ గాంధీ సహా ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి ఈ ఘటనపై అత్యవసర చర్చ నిర్వహించాలని కోరారు. పోలీసు చర్యలో గాయపడిన విద్యార్థులు చికిత్స పొందుతున్న రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వెళ్లి వారిని పరామర్శించనున్నారు. విద్యార్థుల గొంతును అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ సహించబోదని రాహుల్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షల వ్యవస్థలో నెలకొన్న సంక్షోభం, పోలీసు చర్యపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సీజేపీ మార్చ్ సందర్భంగా వేలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనలో 100 మందికి పైగా పోలీసులు, 60 మందికి పైగా నిరసనకారులు గాయపడినట్లు అధికారులు తెలిపారు.

**ప్రధాని నివాసం వద్ద మెరుపు ధర్నా..**

చలో పార్లమెంట్ కార్యక్రమం సందర్భంగా నిన్న సీజేపీ మద్దతుదారులపై పోలీసుల లాఠీచార్జి, నీట్ అవకతవకలను నిరసిస్తూ ఇవాళ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసం వద్ద మెరుపు ధర్నాకు దిగింది. ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ వంటి అగ్రనేతలంతా ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ లోని ప్రధాని నివాసం ముట్టడికి పాదయాత్రగా వెళ్లడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులతో కాంగ్రెస్ నేతల వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో దాదాపు గంటన్నరకు పైగా కాంగ్రెస్ అగ్రనేతలు ఆందోళనకు దిగడంతో రాహుల్ గాంధీకి నచ్చచెప్పడానికి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ రంగంలోకి దిగారు. ప్రధాని నివాసం వద్ద ధర్నా చేస్తున్న చోటికి స్వయంగా కేంద్ర మంత్రి వచ్చి రాహుల్ గాంధీతో చర్చలు జరిపారు. ఆందోళన విరమించాలని విజ్ఞప్తి చేశారు. కాగా యువతపై లాఠీచార్జికి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహిస్తూ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఢిల్లీలో టెన్షన్ వాతావరణం నెలకొంది. మరోవైపు కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందనేది ఉత్కంఠగా మారింది.

# ప్రధాని మోడీ సీరియస్ వార్నింగ్

## "నీట్ పేపర్ లీక్ 'ఘోర పాపం'.. కఠిన శిక్ష తప్పదు"..

**న్యూ ఢిల్లీ:** పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నీట్ పరీక్ష పేపర్ లీక్ కేసుపై ప్రధానమంత్రి మోడీ ఓ కీలక ప్రకటన చేశారు. ఈ ఉదంతంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుందని తెలిపారు. లీకేజీ అనంతరం మళ్లీ పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని ప్రధాని 'ఘోర పాపం'గా అభివర్ణించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కేసులో ప్రమేయం ఉన్నవారందరినీ ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు ప్రధాని స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 13 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడటానికి భయపడేలా, బాధ్యులైన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని నొక్కి చెప్పారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనతో దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమైన నేపథ్యంలో ప్రధాని ప్రకటన వెలువడింది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్ష కావడం వల్ల, ఈ లీకేజీ వ్యవహారం పెద్ద జాతీయ అంశంగా మారింది. ప్రభుత్వం వెంటనే తనిఖీ సంస్థలను లోతుగా దర్యాప్తు చేయాలని ఆదేశించడంతో విచారణ చేపట్టి అరెస్టులు, కఠిన చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఏ అంశాన్నీ తేలికగా తీసుకోకూడదని ప్రధాని పార్లమెంటరీ పార్టీ సమావేశంలో స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి ఘటనలు మళ్లీ జరగకుండా పరీక్షల నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు లేదా అవినీతిని సహించేది లేదని, దోషులకు కఠిన శిక్ష పడుతుందనే స్పష్టమైన సంకేతాన్ని ప్రభుత్వం ఇచ్చింది. మరోవైపు, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ చేపడుతున్న ఆందోళన మంగళవారం కూడా కొనసాగుతోంది. సోమవారం వర్షాకాల సమావేశాల సందర్భంగా వారు పార్లమెంట్ ముట్టడికి యత్నించగా, ఢిల్లీ పోలీసులు వారిని చెదరగొట్టేందుకు చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ, నిరసనకారులు మళ్లీ సాయంత్రానికి జంతర్ మంతర్ వద్దకు చేరుకుని ఆందోళనను కొనసాగిస్తున్నారు.




# ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు ఎక్కువ, చేతలకు తక్కువ అని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. దేవాదుల ప్రాజెక్టు పరిధిలోని మోటార్లను పూర్తిస్థాయిలో నడపడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, దీనివల్ల ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని మండిపడ్డారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాదుల వద్ద 10 మోటార్లు రన్ చేస్తామని గొప్పలు చెప్పిన మంత్రులు, ఇప్పటికీ పూర్తిస్థాయిలో నీటిని ఎత్తిపోయడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. జులై 12న బీఆర్ఎస్ ప్రశ్నించిన తర్వాతే మంత్రులు ఉత్తమ్, భట్టి, పొంగులేటి హెలికాప్టర్‌లో వెళ్లి హడావుడి చేశారే తప్ప క్షేత్రస్థాయిలో పూర్తి పంపుల్ ఆన్ చేయడం లేదన్నారు. మంత్రులు వెళ్లినప్పుడు ఏడు మోటార్లు, తర్వాత కేవలం మూడు మోటార్లే నడుపుతున్నారని విమర్శించారు. కాళేశ్వరంలో నీళ్లు ఎత్తిపోయమమంటే అక్కడా డ్రామాలు ఆడారు. ఇక్కడ ఎందుకు ఎత్తిపోయడం లేదు? ఇక్కడ పూర్తి మోటార్లు ఆన్ చేయడానికి ఏ ఎన్డీఎస్ఏ అడ్డు చెప్పిందని ప్రశ్నించారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా నీళ్ల మంత్రికి తెలియదని సెటైర్ వేశారు.

**ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు:**

సమ్మక్క బ్యారేజీ గుండా ఇప్పటివరకు 105 టీఎంసీల నీళ్లు ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లిపోయాయని, ప్రభుత్వం మాత్రం కేవలం 1.9 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసిందని మండిపడ్డారు. రోజుకు పావు టీఎంసీ చొప్పున 12 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఇది ఎల్‌నినో తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని హరీశ్ రావు దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో సమ్మక్క బ్యారేజీ పూర్తి చేసి, దేవాదుల మూడు ఫేజుల ద్వారా నీళ్లు ఎత్తడానికి సిద్ధంగా ఉంచితే, ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వరంగల్ ప్రాంతం కరువు కోరల్లోకి వెళ్తోందన్నారు. చంద్రబాబుకు నీళ్లు విడిచిపెట్టడమా? తెలంగాణ రైతులకు నీళ్లు ఒడిసిపట్టడమా? మీ ఆలోచన ఏమిటి? మంత్రులేమో 3 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామంటారు, వరంగల్ కలెక్టరేమో నాట్లు వేసుకోవద్దని అఖిలపక్ష సమావేశంలో చెబుతారు. మంత్రులది ఒక మాటైతే, కలెక్టర్‌ది మరో మాటనా అని నిలదీశారు.

**తిట్ల మీద ఉన్న ధ్యాస నీటి బొట్లు ఎత్తడంపై ఏది?:**

బీఆర్ఎస్ నిలదీస్తేనే ప్రభుత్వానికి సోయి వస్తోందని, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టులపై చిల్లర రాజకీయాలు బంద్ చేసి దేవాదుల పరిధిలోని 10 మోటార్లను వెంటనే పూర్తిస్థాయిలో నడిపి దేవాదుల కింద ఉన్న 22 రిజర్వాయర్లను వెంటనే నింపి, 3.17 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అందించాలన్నారు. ప్రభుత్వం వెంటనే కళ్లు తెరవకపోతే వరంగల్, నల్గొండ, కరీంనగర్ రైతాంగాన్ని సమీకరించి భారీ ప్రజాపోరుకు సిద్ధమవుతామని హెచ్చరించారు. రైతు బోరు ఎండితే నీళ్ల కోసం రకరకాల మార్గాలు వెతుకుతాడు. కానీ ప్రభుత్వం ఎందుకు తపన పడటం లేదని ప్రశ్నించారు. రైతులకు ఉన్న సోయి రేవంత్ రెడ్డికి లేదుని దుయ్యబట్టారు. ఎల్‌నినో పేరు చెప్పి ఎగనామం పెడితే బీఆర్ఎస్ ఊరుకోదన్నారు. తిట్ల మీద ఉన్న ధ్యాస నీటి బొట్లు ఎత్తడంపై లేదని, బీఆర్ఎస్‌ను ఆపడం నీ తరం కాదు. ముందు నీళ్లు ఎత్తడంపై దృష్టి పెట్టాలన్నారు.

# సంపాదకీయం



# రెక్కలు తొడుగుతున్న తెలంగాణ!

'ఒక మైలు రహదారి మనల్ని కేవలం ఒక మైలు మాత్రమే ముందుకు తీసుకెళ్తుంది. కానీ ఒక మైలు రన్‌వే ప్రపంచాన్నే మనకు చేరువ చేస్తుంది. అవకాశాల సరిహద్దులను చెరిపేస్తుంది'-- ఈ మాటలు ఏవియేషన్ రంగం ప్రాముఖ్యం ఏమిటో చెప్తాయి. 1930వ దశకంలోనే నిజాం ప్రభుత్వం నాటి హైదరాబాద్ సంస్థానంలో బేగంపేట్, మామునూరు ఎయిర్ పోర్టులు; హకీంపేట్, దుండిగల్ ఎయిర్‌ఫీల్డ్‌లు; ఆదిలాబాద్ ఎయిర్‌స్ట్రిప్ వంటి విమాన సదుపాయాలను ఏర్పాటు చేసింది. 1945లోనే నిజాం ప్రభుత్వం, టాటా సంస్థల భాగస్వామ్యంతో ఏర్పడిన 'డెక్కన్ ఎయిర్‌వేస్' స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహించిన ప్రముఖ వాణిజ్య విమానయాన సంస్థల్లో ఒకటిగా నిలిచి, దేశంలోనే హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. స్వాతంత్ర్యం తర్వాత పరిస్థితులు మారాయి. బేగంపేట మాత్రమే విమానాశ్రయంగా కొనసాగగా వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్, ఇతర ఏవియేషన్ కేంద్రాలు క్రమంగా ఉనికిని కోల్పోయాయి. కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ప్రారంభమైన హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (శంషాబాద్) అనంతర కాలంలో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా నిలిచింది. 2024--25 ఆర్థిక సంవత్సరాన్ని ఆధారంగా చేసుకుని భారతదేశంలోని ప్రముఖ స్వతంత్ర ఆర్థిక పరిశోధనా సంస్థ NCAER (National Council of Applied Economic Research) 2026లో విడుదల చేసిన అధ్యయనం ప్రకారం, శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రత్యక్షంగా, పరోక్షంగా కల్పించిన అవకాశాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.68వేల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరడమే గాక, దీని ద్వారా దాదాపు 3.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. విమానాశ్రయానికి అనుబంధంగా అభివృద్ధి చెందుతున్న జీఎంఆర్ ఏరో సిటీని కలుపుకుంటే ఈ ఆర్థిక ప్రయోజనాలు రూ.75వేల కోట్లకు పెరుగుతాయని ఈ అధ్యయనం వెల్లడించింది. ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో 5శాతానికి పైగా వాటా కలిగి ఉండటం విశేషం. 2037--38 నాటికి రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం--ఏరో సిటీ వల్ల తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ. 2.13 లక్షల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం చేకూరడంతో పాటు దాదాపు 9.8 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని NCAER అంచనా వేసింది. Airports Council International (ACI Asia --Pacific & Middle East) కూడా NCAER అధ్యయనాన్ని ఉటంకిస్తూ, రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తెలంగాణకు గ్రోత్ ఇంజిన్‌గా మారిందని పేర్కొంది. విమానాశ్రయం అంటే కేవలం విమానాల రాకపోకలకు కేంద్రం మాత్రమే కాదు. అది పెట్టుబడులను ఆకర్షించడానికి, పరిశ్రమల విస్తరణకు, ఉపాధి అవకాశాల పెంపునకు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి చోదకశక్తి. అందుకు ఈ గణాంకాలు సాక్ష్యం. అయితే, శంషాబాద్ విమానాశ్రయం తర్వాత రాష్ట్రంలో విమానయాన మౌలిక సదుపాయాల విస్తరణలో చెప్పుకోదగ్గ పురోగతి కనిపించలేదు. గత ప్రభుత్వ హయాంలో ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కు అనే రీతిలో ప్రయత్నాలు సాగాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం వైమానికరంగ వైభవాన్ని తిరిగి పునరుద్ధరించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విస్తరించే లక్ష్యంతో సమగ్ర కార్యాచరణ చేపట్టింది. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం ఈ విషయంలో ముందుండటం వరంగల్ బిడ్డగా, జిల్లా మంత్రిగా నాకు ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగించే విషయం. చారిత్రక వారసత్వానికి, సాంస్కృతిక వైభవానికి చిరునామాగా నిలిచిన వరంగల్‌కు విమానాశ్రయం రావాలనేది నా ప్రాంత ప్రజల దశాబ్దాల నాటి కల. ఆ చిరకాల ఆకాంక్ష సాకారమయ్యే దిశగా అడుగులు పడుతుండటం ప్రతి వరంగల్ వాసికి గర్వకారణం. ఉత్తర తెలంగాణ అభివృద్ధికి గేట్‌వేగా మొత్తం 950 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న వరంగల్ మామునూరు విమానాశ్రయాన్ని కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించేలా, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా తీర్చిదిద్దుతామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాటలకు అనుగుణంగా వరంగల్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు కానున్నది. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్, కొత్తగూడెం, పెద్దపల్లి, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లలో విమానాశ్రయాల ఏర్పాటుపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే ఆదిలాబాద్‌లోని పాత ఎయిర్ స్ట్రిప్‌ను విస్తరించి రక్షణ-- పౌర విమానయాన సేవల సంయుక్త వినియోగ (Defence--Civil) విమానాశ్రయంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వశాఖ, రక్షణశాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI)తో కలిసి చర్యలు చేపడుతున్నది. రక్షణశాఖ ప్రాథమిక ఎయిర్‌ఫీల్డ్ మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేసిన తర్వాత, పౌర విమానయానశాఖ సివిల్ టెర్మినల్‌ను ఏర్పాటు చేసి ప్రయాణికుల సేవలను ప్రారంభించే దిశగా కార్యాచరణ కొనసాగుతున్నది. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన 2 జూన్ 2028న ప్రారంభిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఈ మధ్యే ప్రకటించడం రాష్ట్రాభివృద్ధిపై ఆయనకున్న దృఢ సంకల్పం, నిబద్ధతను చాటుతున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలుత ప్రతిపాదించిన పాల్వంచ ప్రాంతం విమానాశ్రయ ఏర్పాటుకు అనుకూలంగా లేదని అధ్యయనాల్లో తేలినప్పటికీ, ఈ మధ్యే కొత్తగూడెం సమీపంలో సీతంపేట, సుజాతనగర్‌లలో నిర్వహించిన పరీక్షల్లో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు ఆశాజనకమైన పరిస్థితులు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. పెద్దపల్లి జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు కొనసాగిస్తున్నది. గతంలో రామగుండం--బసంత్‌నగర్ ప్రాంతాన్ని పరిశీలించినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల ఆ స్థలం విమానాశ్రయ ఏర్పాటుకు అనుకూలంగా లేదని తేలింది. దీంతో ప్రత్యామ్నాయ ప్రాంతాలను గుర్తించి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. మొత్తంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఆకాశ మార్గాలతో అనుసంధానించి, అవకాశాలకు ద్వారాలు తెరవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కార్యాచరణను అమలుచేస్తున్నది. విమాన అనుసంధానాన్ని విస్తరించి పెట్టుబడుల ఆకర్షణ; పర్యాటకరంగ అభివృద్ధి; స్థానిక యువతకు ఉపాధి అవకాశాల పెంపు; పరిశ్రమల విస్తరణ; హోటళ్లు, లాజిస్టిక్స్ కేంద్రాలు, గిడ్డంగుల ఏర్పాటు; స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను అందుబాటులోకి తేవడం; గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానాన్ని మరింత సులభతరం చేయడం వంటి ప్రత్యేక లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది. తెలంగాణ రాష్ట్రం రెక్కలు తొడిగి ప్రపంచంతో అనుసంధానమయ్యేందుకు వేగంగా అడుగులు వేస్తున్నది.

# విభజన హామీలపై తెలంగాణ పోరు..

## కేంద్రంపై రేవంత్ సర్కార్ దండయాత్ర!




ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లయినా నేటివరకు విభజన సమస్యలు పరిష్కారం కాలేదు. దీనికి తోడు మరిన్ని సమస్యలు రాష్ట్రాన్ని వెంటాడుతున్నాయి. అయితే, నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. ఈ సమావేశాల్లోనైనా తెలంగాణకు సంబంధించిన కొన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా? అనే చర్చ మరోసారి మొదలైంది. కేంద్రం వద్ద రాష్ట్రం ప్రతిపాదించిన అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. పార్లమెంట్‌సమావేశాల్లో ఈ అంశాలపై నిలదీయడానికి రాష్ట్రంలోని అఖిలపక్ష ఎంపీలతో సీఎం రేవంత్‌ఇప్పటికే సమావేశం నిర్వహించారు. కేంద్రం వద్దనున్న పెండింగ్ అంశాలు, వాటి వివరాలన్నింటినీ ఎంపీలకు వివరించారు. ఇంకేదైనా వివరాలు అందించడానికి ప్రత్యేకంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో రాష్ట్రం తరఫున ప్రత్యేక అధికారిని అందుబాటులో ఉంచనున్నట్టు ఇప్పటికే సీఎం ప్రకటించారు. ఇందుమూలంగా గతంలో కంటే ప్రభుత్వ సమాచారం ఎంపీలకు సులువుగా లభ్యం కానుంది. కేంద్రం వద్ద రాష్ట్రానికి సంబంధించి 11 శాఖల పరిధిలో 49 అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని సీఎం.. ఎంపీలకు వివరించారు. అత్యధికంగా విద్యుత్, సింగరేణిలకు సంబంధించిన అంశాలే పెండింగ్‌లో ఉన్నట్టు పేర్కొన్నారు.

### మెట్రో సెకండ్ ఫేజ్‌కు అనుమతి?

అలాగే.. మెట్రో రెండోదశకు రావాల్సిన అనుమతి గురించి తెలిపారు. మొదటి దశ అంచనా వ్యయాన్ని పరిశీలించి నివేదిక ఇచ్చిన తరువాత రెండో దశకు ముహూర్తం ఖరారు కానుంది. ఈ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని ప్రభుత్వం ఆరోపిస్తున్నది. ఈ నేపథ్యంలో ఈ పార్లమెంట్‌సమావేశాలు పూర్తయ్యేలోగా కమిటీ ఏర్పాటు చేసి అంచనాలను ప్రారంభించాలని కోరుతున్నారు. రెండోదశలో మొత్తం 123 కి.మీ. మేర కేంద్రం అనుమతి ఇవ్వాల్సి ఉంది. మూసీ పునరుజ్జీవానికి కేంద్రం ఇప్పటికే రక్షణశాఖ భూమిని కేటాయించింది. ఈ ప్రాజెక్టు అయ్యే వ్యయంలో 60 శాతం గ్రాంట్‌రూపంలో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది. హైదరాబాద్‌సీవరేజీ ప్రాజెక్టుకు రూ.17,212 కోట్ల సాయం అందించాని కోరింది. సీఎం రేవంత్ 2024 అక్టోబరు 6న ప్రధాని మోడీకి లేఖ కూడా రాశారు. ఆ తర్వాత ఆర్‌అండ్ బీ, మున్సిపల్, వ్యవసాయం, ఆర్థిఖ శాఖలకు సంబంధించిన అంశాలు సైతం పెండింగులో ఉన్నాయని.. ఎంపీలకు వివరించారు. దీనిలో ప్రధానంగా ఆర్‌ఆర్‌ఆర్ 350 కి.మీ. మేర నిర్మాణం చేపట్టాల్సి ఉండగా.. దీనికి అనుమతి రావాల్సి ఉంది. నిర్మాణానికి రూ.34,367 కోట్లు అవసరం అవుతాయని కేంద్రానికి రాష్ట్ర సర్కారు తెలిపింది. ఉత్తరభాగానికి సంబంధించి 1,918 హెక్టార్ల భూమి అవసరం కాగా ఇందులో 1,833 హెక్టార్ల భూమిని ఇప్పటికే సేకరించారు. దక్షణ భాగానికి ఆమోదం లభిస్తే త్వరగా భూసేకరణ పూర్తి చేస్తామని రాష్ట్రం ఇప్పటికే కేంద్రానికి విన్నవించింది.

### హైవేలు, ఎయిర్‌పోర్టులు..


హైదరాబాద్ నుంచి బందర్ పోర్ట్‌వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవేను మంజూరు చేయాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ ఇటీవల కోరారు. అందుకోసం ప్రత్యేకంగా ఢిల్లీకి వెళ్లి పలువురు కేంద్రమంత్రులను కలిశారు. సీఎం కోరిన అంశాలకు ప్రాథమిక ఆమోదం లభించింది. కానీ, కేంద్ర కేబినెట్ ఆమోదించాల్సి ఉంది. దాని నిర్మాణానికి రూ.17వేల కోట్లు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. హైదరాబాద్- విజయవాడ హైవేకు సమాంతరంగా మరొక జాతీయ రహదారి అవసరమని, ఈ నేపథ్యంలో బందర్‌వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేను మంజూరు చేయాలని రాష్ట్ర సర్కారు కోరింది. వరంగల్, ఆదిలాబాద్‌తో పాటు పాల్వంచ, పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్ వద్ద ఎయిర్ పోర్టులు నిర్మించాలని రేవంత్ సర్కార్ కేంద్రానికి ప్రతిపాదనలు చేసింది. త్వరగా వీటిని మంజూరు చేయాలని ఇప్పటికే కోరింది. అలాగే.. రైల్వే లైన్‌కనెక్టివిటీని పెంచాలని రిక్వెస్ట్ చేసింది. బోధన్-లాతూరు 128కి.మీ. రైల్వే లైన్‌పై ఇప్పటికే 2025 సెప్టెంబర్ 29న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సమర్పించింది. కాగా, రాష్ట్ర ప్రభుత్వం తన వంతు వాటాగా ఎన్ని నిధులను భరిస్తుందో తెలపాలని రైల్వేశాఖ 2025 డిసెంబర్‌లో 29న రాష్ట్రాన్ని కోరింది. అందుకు రాష్ట్రం కూడా బదులిచ్చింది. అలాగే.. పటాన్‌చెరువు నుంచి ఆదిలాబాద్ వరకు 320 కి.మీ, కాచిగూడ నుంచి జగ్గయ్యపేట వరకు 250 కి.మీ, గద్వాల నుంచి డోర్నకల్ వరకు, కల్వకుర్తి నుంచి మాచర్ల 120 కి.మీ, వికారాబాద్‌నుంచి కృష్ణావరకు 122 కిలోమీటర్లు, ఆర్‌ఆర్‌ఆర్ చుట్టూ రైల్వే కనెక్టివిటీ కోసం సీఎం రేవంత్ కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఆ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేయాలని ఆయన కోరారు.

### ఫండ్స్ పంచాయితీ..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 12 ఏళ్లు గడిచాయి. అయినప్పటికీ రాష్ట్ర విభజన సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు. రూ. వేల కోట్ల నిధులు బ్యాంకుల్లో మూలుగుతున్నాయి. వివాదాలు పరిష్కారం అయితే ఈ నిధులను రాష్ట్ర ప్రజలు,ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా వాడుకునే చాన్స్ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కానీ కేంద్రం చొరవ చూపకపోవడం, ఇరు రాష్ట్రాలు ఎవరికి వారు మొండిగా వ్యవహరిస్తుండటంతో పరిష్కారం దొరకడం లేదు. దీంతో పాటు కేంద్రం విభజన చట్టంలో పేర్కొన్న హామీలను సైతం అమలు చేయడంలేదని రేవంత్ ప్రభుత్వం ఆరోపిస్తున్నది. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని సైతం కేంద్రం మంజూరు చేయలేదని, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం భవన శాశ్వత నిర్మాణ పనులు ముందుకుసాగడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేడియల్‌రోడ్ల కోసం రూ.45 వేల కోట్లు ఇవ్వాలని మోడీ సర్కారును రాష్ట్ర ప్రభుత్వం కోరింది. గోదావరి మూసీ లింక్ ప్రాజెక్టుకు అయ్యే వ్యయంలో 25 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వ అర్బన్‌చాలెజింగ్ ఫండ్‌నుంచి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరతోంది. అలాగే.. రాష్ట్రంలో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, ఐఐఎం మంజూరు చేయాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. పీఎం ఆవాస్‌యోజన కింద 11 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్న విషయం తెలిసిందే.

# నిర్లక్ష్యమే అసలు వైరస్!

ప్రపంచాన్ని ఎన్నో వైరస్‌లు వణికించాయి. వాటిలో కొన్ని శాస్త్రవేత్తల కృషితో అదుపులోకి వచ్చాయి, మరికొన్నింటికి సమర్థవంతమైన చికిత్సలు కూడా అందుబాటులోకి వచ్చాయి. కానీ ఒక వైరస్ మాత్రం ఇప్పటికీ సమాజాన్ని నిశ్శబ్దంగా వెంటాడుతోంది. అది నిర్లక్ష్యం. ఈ వైరస్‌కు మందు లేదు, టీకా లేదు. కానీ దీని ప్రభావం మాత్రం ప్రతి కుటుంబం, ప్రతి వ్యవస్థ, ప్రతి వ్యక్తి జీవితాన్ని తాకుతోంది. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం ప్రమాదాలకు కారణం వేగం కాదు, నిర్లక్ష్యం. హెల్మెట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం ఇవన్నీ చిన్న తప్పులుగా కనిపించినా, వాటి ఫలితం ప్రాణనష్టం. అలాగే ఆరోగ్య విషయంలో చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం అనేక తీవ్రమైన వ్యాధులకు దారి తీస్తోంది. పర్యావరణ పరిరక్షణ విషయంలోనూ ఇదే పరిస్థితి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించకపోవడం, చెట్లను విచక్షణారహితంగా నరికి వేయడం, నీటిని వృథా చేయడం ఇవి ఒక్కరోజులో సమస్యలను సృష్టించవు. కానీ సంవత్సరాల తరబడి కొనసాగితే ప్రకృతి సమతుల్యతను దెబ్బతీసి, భవిష్యత్ తరాలకు ప్రమాదకరమైన పరిస్థితులను మిగులుస్తాయి. పాలనలో నిర్లక్ష్యం, పౌరుల బాధ్యతారాహిత్యం కలిసి సమాజ పురోగతికి అడ్డంకిగా మారుతున్నాయి. అధికారులు తమ బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారు. అదే సమయంలో ప్రజలు తమ పౌర బాధ్యతలను విస్మరిస్తే ప్రభుత్వ వ్యవస్థలు కూడా సమర్థంగా పనిచేయలేవు. కాబట్టి బాధ్యత అనేది ఒకవైపు మాత్రమే ఉండేది కాదు; అది పరస్పర సహకారంతోనే ఫలిస్తుంది. విద్యా రంగంలో కూడా నిర్లక్ష్యం భవిష్యత్తును దెబ్బతీస్తుంది. చదువును చివరి నిమిషానికి వాయిదా వేయడం, ఉపాధ్యాయుల సూచనలను పట్టించుకోకపోవడం, తల్లిదండ్రులు పిల్లల అభ్యాసంపై శ్రద్ధ చూపకపోవడం ఇవి వ్యక్తిగతంగా కనిపించినా, దీర్ఘకాలంలో సమాజ నాణ్యతను ప్రభావితం చేస్తాయి. నిర్లక్ష్యాన్ని చిన్న పొరపాటుగా చూడకూడదు. అది ఒక్కోసారి ప్రాణాలను, అవకాశాలను, అభివృద్ధిని మింగేసే మౌన శత్రువు. అప్రమత్తత, బాధ్యత, క్రమశిక్షణ అనే మూడు విలువలను ప్రతి వ్యక్తి జీవితంలో అలవర్చుకున్నప్పుడే ఈ వైరస్‌ను జయించగలం. వైరస్‌లు శరీరాన్ని మాత్రమే బలహీనపరుస్తాయి. కానీ నిర్లక్ష్యం వ్యక్తిని, కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని బలహీనపరుస్తుంది. అందుకే "నిర్లక్ష్యమే అసలు వైరస్!" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ మనసులో పెట్టుకుని బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉంది.



సంపదకియం పేజీలో రచనలు పంపవలసిన వాట్సాప్ నంబర్ మెయిల్ ఐడి 9951512539
flashindia999@gmail.com

# లోక్‌సభ స్పీకర్‌తో రాహుల్ గాంధీ భేటీ..



**న్యూ ఢిల్లీ :** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మంగళవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ప్రతిపక్ష ఎంపీలతో కలిసి కలిశారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, నీట్ పరీక్షల అక్రమాల వ్యవహారంపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతును పార్లమెంట్‌లో వినిపించే వరకు ప్రతిపక్షం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.సమావేశం అనంతరం రాహుల్ గాంధీ ఎక్స్‌లో స్పందిస్తూ.. "ప్రతిపక్ష ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్‌ను కలిశాం. మా డిమాండ్ చాలా స్పష్టం. నిన్న విద్యార్థులపై జరిగిన దారుణమైన లాఠీచార్జ్, పరీక్షల సంక్షోభంపై ప్రభుత్వం చూపుతున్న పూర్తి బాధ్యతారాహిత్యంపై పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చ జరగాలి." అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి న్యాయమైన ప్రశ్నలు అడిగినందుకే వారిపై దాడి చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. "యువత భవిష్యత్తుపై పార్లమెంట్‌లో చర్చించకపోతే.. ఆ పార్లమెంట్ ఉద్దేశమేంటి? ఈ అంశాన్ని ప్రతిపక్షం ఎట్టి పరిస్థితుల్లోనూ పక్కన పడనివ్వదు. విద్యార్థుల గొంతు వీధుల్లోనూ, పార్లమెంట్‌లోనూ వినిపించేలా చేస్తాం." అని అన్నారు.

**మోడీపై తీవ్ర విమర్శలు**

అంతకుముందు సోమవారం కూడా రాహుల్ గాంధీ ప్రధాని మోడీపై తీవ్ర విమర్శలు చేశారు. దేశ చరిత్రలోనే 'యువతకు అత్యంత వ్యతిరేక ప్రధానమంత్రి మోడీయేనని ఆరోపించారు. "152 ప్రశ్నాపత్రాల లీకులు జరిగాయి. 7.5 కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారు. కానీ ఒక్క నిందితుడికి కూడా శిక్ష పడలేదు. శిక్ష పడింది మాత్రం కష్టపడి చదివిన యువతకే." అని ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొన్నారు.

**'సంసద్ చలో' మార్చ్‌లో ఉద్రిక్తత**

సోమవారం 'సంసద్ చలో' కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులు, నిరసనకారులు పార్లమెంట్ స్ట్రీట్ సమీపంలో చేరుకున్నారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే పార్లమెంట్ వైపు ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈ ఘటన అనంతరం ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై ఢిల్లీ పోలీసులు ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

# చర్చకు కేంద్రం సిద్ధం



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** నిబంధనల ప్రకారమే పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయి తప్ప విపక్షాల ఆలోచనకు అనుగుణంగా జరగవని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. జంతర్ మంతర్‌లో ధర్నాలకు వెళ్లి ఫోటోలు దిగడం కోసమే విపక్ష సభ్యులు ఆందోళనలు చేసి సభను వాయిదా వేయిస్తున్నాయని ఆరోపించారు. ఇవాళ ఓ న్యూస్ చానల్‌తో మాట్లాడిన ఆయన.. నీట్, ప్రజా సమస్యలపై చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నీట్ లీక్ బాధాకరం అని ఈ అంశంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. నీట్‌పై సమగ్ర సమాధానం ఇస్తామన్నారు. గతంలో జరిగిన పేపర్ లీక్‌లపై ఎవరైనా రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు.

**ప్రభుత్వ ఆలోచన అదే:**

నీట్ రీ ఎగ్జామ్ నిర్వహించామని పరీక్ష ఫలితాలు కూడా వెలువడ్డాయన్నారు. ఓ వైపు పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో పార్లమెంట్ ముట్టడికి పిలుపునిస్తే ఏ ప్రభుత్వమైనా నిరసనకారులను పార్లమెంట్ వరకు రానిస్తుందా అని ప్రశ్నించారు. నిరసనకారులను పార్లమెంట్ వరకు రానివ్వకుండా ఆపాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. నీట్ అంశంపై చర్చించడానికి స్పీకర్ అంగీకరించినా ఇప్పుడే చర్చ జరగాలని, జీరో అవర్ రద్దు చేసి చర్చపెట్టాలని అడగడం ఏంటని నిలదీశారు.

**బీజేపీకి ఏం సంబంధం:**

అయోధ్య విరాళాల చోరీతో బీజేపీకి సంబంధం లేదని ఈ చోరీ కేసుపై సిట్ సమగ్రంగా విచారణ చేస్తోందన్నారు. గుడిలో పని చేస్తున్న ఓ వ్యక్తి దురాశతో చేసిన పనికి దానిని బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు ఆపాదించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రతి సంస్థలో మంచి వారు చెడ్డవారు ఉండారని ఎవరో ఒకరిద్దరు చేసిన పనిని పార్టీకి ఆపాదించడం ఏంటన్నారు. వచ్చే ఏడాది యూపీలో ఎన్నికలు ఉన్నాయని అందువల్లే ఆ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రామ మందిరం నిర్మించిన బీజేపీపై విపక్షాలు దుర్మార్గమైన ఆలోచనలు చేస్తోందన్నారు.



### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో ఘనంగా వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్ జన్మదిన వేడుకలు

**తలకొండ పల్లి ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ అజీజ్ జన్మదిన వేడుకలు గట్టుఇప్పల పల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా జరిగాయి.స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి – మాధవి దంపతులు మరియు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డిలు అజీజ్ ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం ఎస్ఐఆర్ ఇన్చార్జ్ సంధ్యారెడ్డి, పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘురాములు, భగవాన్ రెడ్డి, ఏం ఎంసీ డైరెక్టర్ అంజయ్య గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, డేవిడ్, ఆరిఫ్, ప్రదీప్ రెడ్డి, రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి



**తలకొండ పల్లి ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

గట్టిపల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి 10 మంది బి.ఎల్.ఎ (BLA)లకు నియమించబడిన 27 మంది సూపర్వైజర్లతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి.ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.

**ప్రత్యక్ష పరిశీలన:** ప్రతి సూపర్వైజర్ తమ పరిధిలోని బి.ఎల్.ఎ (BLA) మరియు బి.ఎల్.ఓ (BLO)లతో పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, వార్డులలో ప్రతి ఇంటినీ, ప్రతి ఓటరినీ ప్రత్యక్షంగా కలవాలి.

**వివరాల సరిచూపు:** ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో క్షుణ్ణంగా తనిఖీ చేయాలి అన్నారు. గడువు లోగా పూర్తి చెయ్యాలని సూచించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమం కోసం నియమించిన అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఆగస్టు 3వ తేదీలోపు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి విస్మరణకు గురికాకూడదు. నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, గడువులోగా పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఇన్చార్జిలు అయిల్ శ్రీనివాస్ గౌడ్, సంధ్యా రెడ్డిలతో పాటు జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు ఆందోళన!

### గొడవలు జరిగితే భర్త ఉద్యోగాన్ని ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?

**న్యూ ఢిల్లీ :** వైవాహిక విభేదాలు వచ్చినప్పుడు భర్త పనిచేసే సంస్థకు ఫిర్యాదు భార్య ఫిర్యాదు చేయడం, ఉద్యోగం ఊడేలా ప్రయత్నించడం ఎంత వరకు కరెక్ట్? దానివల్ల ఎలాంటి నష్టం జరుగుతుందో దేశ అత్యున్నత న్యాయ–స్థానం స్పష్టం చేసింది. భార్యాభర్తల గొడవల సమయంలో చాలామంది మహిళలు భర్త యాజమాన్యానికి ఉత్తరాలు రాస్తున్నారని, ఇది చాలా తప్పుడు పద్ధతి అని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. న్యాయమూర్తులు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల ఓ కేసుకు సంబంధించిన బదిలీ పిటిషన్‌ను విచారిస్తున్నప్పుడు ఈ సంచలన వ్యాఖ్యలు చేసింది. విడాకులు కోరడం వేరని, కానీ భాగస్వామి ఉపాధిని దెబ్బతీయడం అత్యంత దారుణమైన విషయమని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. భర్త ఉద్యోగం పోతే, ఆ తర్వాత ఆమెకు అందాల్సిన పోషణ ఖర్చుల (మెయింటెనెన్స్) దావాకు కూడా ఎలాంటి ఆధారం లేకుండా పోతుందని హెచ్చరించారు.ఈ విచారణ వెనుక ఓ పెద్ద వివాదమే ఉంది. గజియాబాద్‌కు చెందిన ఓ మహిళ, తనపై అస్సాంలో నమోదైన పరువు నష్టం కేసును గజియాబాద్‌కు మార్చాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇప్పటికే గజియాబాద్‌లో భర్తపై అనేక కేసులు నడుస్తున్నాయని కోర్టుకు తెలిపింది. అయితే ఈ పరువు నష్టం కేసు నేరుగా భర్త వేసింది కాదు. ఎయిర్ ఫోర్స్ అధికారి అయిన తన భర్త, సర్వీస్ నిబంధనలకు విరుద్ధంగా సొంత వ్యాపారం నడుపుతున్నాడంటూ సదరు మహిళ ఢిల్లీలోని ఎయిర్ ఫోర్స్ అధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆమె భర్త స్నేహితుడు, సహోద్యోగి ఈ పరువు నష్టం దావా వేశారు.ఈ ఫిర్యాదు వెనుక తన వద్ద బలమైన కారణం ఉందంటూ మహిళ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భర్తే ముందుగా తమపై ఎయిర్ ఫోర్స్ హెల్మెట్ దొంగిలించారంటూ అసత్య ఫిర్యాదు చేశారని కోర్టుకు తెలిపారు. ఆ వస్తువు ఎక్కడుందో తెలుసుకోవడానికే తాను ఎయిర్ ఫోర్స్ అధికారులకు వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ వాదనలు విన్న న్యాయస్థానం, ఈ వ్యవహారాన్ని పరిష్కారం కోసం సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వ కేంద్రానికి (మీడియేషన్ సెంటర్) పంపింది. అంతేకాకుండా, గొడవలన్నీ సర్దుమనుచుకుని మోపిన ఆరోపణలను ఉపసంహరించుకోవాలని సదరు మహిళకు సలహా ఇవ్వాలని ఆమె తరఫు న్యాయవాదికి జస్టిస్ నాగరత్న సూచించారు.

# తలకొండపల్లి లో ఘనంగా ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల గొంతుక. దేశంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఏకైక గొంతుక మల్లికార్జున ఖర్గే. తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపిస్తున్న ఆయన సేవలు వెలకట్టలేనివి. దేశ ప్రగతికి, ప్రజాస్వామ్య రక్షణకు ఆయన చూపిస్తున్న మార్గం అందరికీ ఆదర్శనీయం అన్నారు. ఆయన ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరి భాస్కర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి రెడ్డి.డిసీసి ప్రధాన కార్యదర్శి రఘురాములు ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు రమాదేవి, మార్కెట్ డైరెక్టర్లు అంజయ్య గుప్తా . అజీమ్, శ్యాంసుందర్ రెడ్డి, జుట్టు తిరుపతయ్య. మాజీ సర్పంచ్ పయవుల రమేష్, మాజీ ఎంపిటిసి రాములు. జోగు రమేష్, డేవిడ్, అవాంఛ నరసింహ రెడ్డి. రాజు రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రమేష్, మీసేవ మల్లేష్, పోతుగంటి గణేష్, పుట్ట పాండు, కటిక వెంకటేష్, పోతుగంటి సురేష్, శ్రీను, మైసయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే మిర్యాలగూడను ప్రథమ స్థానంలో నిలిపేలా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి





**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో మిర్యాలగూడ శా–సనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత మరియు ఎస్ఐఆర్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షబ్బీర్ అలీ సమక్షంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,వార్డ్ ఇన్‌చార్జ్‌లు,బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎలు)తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే అత్యంత కీలకమైన ప్రక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడంతో పాటు, ఎలాంటి తప్పులు,లోపాలు లేకుండా ఓటరు జాబితాను రూపొందించడంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ,అవసరమైన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని. అలాగే 29వ వార్డ్ లో చురుకుగా పాల్గొని దాదాపు 500 ఫామ్స్ ఫిల్ చేసిన బిఎల్ఎ అంగవైకల్యం కలిగిన యువతీ శివానిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.ఈ సందర్భంగా శివానిని అభినందించారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ,పార్టీ శ్రేణులు బూత్ స్థాయి నుంచి సమర్థవంతంగా పనిచేసి నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రంలో మిర్యాలగూడకు ఆదర్శ స్థానాన్ని తీసుకురావాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పట్టణ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్‌చార్జ్‌లు, బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎలు),పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నమంతా ఓ నాటకం



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ట్రైనీ ఐపీఎస్ వేధింపుల కేసులో ఊహించని మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి నిన్న (సోమవారం) ఆత్మహత్యాయత్నం చేసుకుని, ఆస్పత్రి పా–లైనట్లు వార్తలు రాగా.. సాయంత్రానికి సూసైడ్ నోట్ బయటికొచ్చింది. అయితే తాజాగా.. అతను సూసైడ్ అటెంప్టే చేయ–లేదని వైద్యులు తేల్చేశారు. ఉదయ్ కృష్ణారెడ్డికి చేసిన టెస్టుల్లో అతను ఫుల్లుగా మందుకొట్టి.. స్పృహ లేకుండా నిద్రపోయాడని తేలిందన్నారు. ఆహారం తీసుకోకుండా అతిగా మద్యం సేవించడం వల్లే అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు వివరించారు. రక్తంలో ఎలాంటి విష పదార్థాలు లేవని తేలడంతో.. కేసును పక్కదారి పట్టించేందుకు అతను సూసైడ్ డ్రామా ఆడినట్లు పోలీసులు అంచనాకు వచ్చారు. ఆ సూసైడ్ నోట్ కూడా మద్యం మత్తులో రాసి ఉంటాడని భావిస్తున్నారు.ఆదివారం (జులై 19) సాయంత్రం అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో ఉదయ్ కృష్ణారెడ్డిపై లైంగిక వేధింపుల కేసు నమోదయింది. బాధితురాలు ఇచ్చిన వివరాలతో పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆ తర్వాత ఉదయ్ కృష్ణారెడ్డి అమీర్ పేట్ లోని తన ఫ్రెండ్ రూమ్ కు వెళ్లి.. అతిగా మద్యం తాగాడు. సోమవారం ఉదయం నిద్ర లేపినా లేవకపోవడంతో.. అతని సోదరుడు ప్రణయ్, ఇతర స్నేహితులు కలిసి ఎస్ఆర్ నగర్లో ప్రైవేట్ ఆస్పత్రికి పంపారు. ఉదయ్ బెడ్ పక్కనే మద్యం సీసాలతో పాటు శానిటైజర్ కూడా ఉండటంతో దానిని తాగి సూసైడ్ అటెంప్ట్ చేసి ఉంటాడని కంగారుపడ్డారు. బ్లడ్ శాంపిల్స్ సేకరించిన వైద్యులు.. రిపోర్టు వచ్చేవరకూ ఏమీ చెప్పలేమన్నారు. తీరా చూస్తే రిపోర్ట్స్ లో ఉదయ్ కృష్ణారెడ్డి మద్యం అతిగా తాగడం వల్లే స్పృహలేకుండా పడుకున్నట్లు తేలింది. ఈ క్రమంలో పోలీసులు నెక్స్ట్ ఏం చేస్తా–రు? ఉదయ్ కృష్ణారెడ్డిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు? అన్న దానిపై సందిగ్ధత నెలకొంది.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి





**జనగాం,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025--26 కింద లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టి ఈ నెల 24 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు .మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025--26 అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్.. .ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025--26 అమలు, లక్ష్యాల కేటాయింపు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, బ్యాంకు అనుసంధాన అంశాలు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025--26 కింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను ఎస్సీ జనాభా ప్రాతిపదికగా మూడు కేటగిరీల వారీగా మండలాలు, మున్సిపాలిటీలకు కేటాయించినట్లు తెలిపారు. ఆయా కేటగిరీలకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ఎంపిక ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని మండలాలు, మున్సిపాలిటీలు తమకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి... తుది జాబితాను 24.07.2026 (శుక్రవారం)లోపు ఖరారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన గడువు నిర్దేశించారు. బ్యాంకర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద ఎంపికైన లబ్ధిదారులు రుణాల మంజూరు, బ్యాంకు ఖాతాలు, డాక్యుమెంటేషన్ ఇతర బ్యాంకింగ్ సేవలకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువులోపు లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసి ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025--26ను విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (DSCSCDS Ltd.), జనగామ కార్యనిర్వాహక సంచాలకులు, అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు), మున్సిపాలిటీల కమిషనర్లు అలాగే బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డి కాలువ ద్వారా సాగునీరు విడుదల

### భువనగిరి, నకిరేకల్ నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది
### ప్రభుత్వ విప్ వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**వలిగొండ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ధర్మారెడ్డి కాలువ జీరో పాయింట్ వద్ద నుండి దిగువ ప్రాంతాలకు సాగునీటిని విడుదల చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ... భువనగిరి, నకిరేకల్ నియోజకవర్గాల ప్రజల చిరకాల ఆకాంక్ష అయినయువంటి ధర్మారెడ్డి కాలువ ద్వారా నేడు నీటిని విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతంలో పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాలువ పనులను వేగవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాలువల ఆధునీకరణ చేపట్టి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ధర్మారెడ్డి కాలువ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు సాగునీటిని అందించడం సంతోషకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే ఈ పనులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేశామని తెలిపారు. గతంలో నీళ్లు, నిధులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని నేడు ధర్మారెడ్డి కాలువ పూర్తవడంతో ఈ నీళ్ల ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందుతోందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సై యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**వలిగొండ, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** వలిగొండ సబ్ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్ జన్మదిన సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సై యుగేంధర్ గౌడ్ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై యుగేంధర్ గౌడ్ ను జర్నలిస్టు యూనియన్ సభ్యులు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తూ మండలంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న ఆయన భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బొడిగె సుదర్శన్, సంగిశెట్టి విజయ్ కుమార్, రెబ్బ కుమారస్వామి, దేశపాక కృష్ణ స్వామి, మార్క భగవంత, వీసం రాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్షపాతం గణనీయంగా తగ్గే అవకాశం




**జనగాం,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** ఎల్‌నీనో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వర్షాభావ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆయా జిల్లాల్లో వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులు తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రివర్గానికి అందజేస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను ప్రత్యేక అధికారిగా నియమించారు. వర్షాభావ పరిస్థితుల నుంచి జిల్లాలను ఎలా గట్టెక్కించాలి, రైతులకు ఎలాంటి భరోసా కల్పించాలి, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. వర్షాభావ పరిస్థితులపై సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి, రాష్ట్రానికి అందాల్సిన సహాయం, కేంద్రం నుంచి పొందాల్సిన మద్దతుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి స్పష్టం చేశారు.



## కుకునూర్ పల్లిలో శ్రీరాముని తలంబ్రాల పంపిణీ

**కొండపాక,ఫ్లాష్ ఇండియా :** సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లిలోని నూతన వారాహి అమ్మవారి ఆలయంలో భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాలను 'భక్తి-రత్న' రామకోటి రామరాజు భక్తులకు పంపిణీ చేశారు. రాష్ట్రంలో లక్ష మంది భక్తులతో 300 కిలోల గోటి తలంబ్రాలు తయారు చేయించి భద్రాచలానికి సమర్పించామని, అక్కడ నుండి తెచ్చిన 100 కిలోల ముత్యాల తలంబ్రాలను ఇక్కడ అందిస్తున్నామని ఆయన తెలిపారు. రామరాజు సేవలను కొనియాడుతూ వారహి మాత ఆలయ కమిటీ చైర్మన్ మమతమ్మ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ రామప్ప, కాసం నవీన్ కుమార్, పిష్క అమరేందర్, కాపర్తి శ్రీనివాస్, గంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సర్ కార్యక్రమంపై బిఎల్ఎ లతో సమీక్ష సమావేశం




**రామన్నపేట, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో సర్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ... సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త ఎంతో కష్టపడి పనిచేశారని అభినందించారు. చివరి దశకు చేరుకున్న ఈ ప్రక్రియను అదే నిబద్ధతతో పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రతి ఓటు అత్యంత కీలకమని స్పష్టం చేశారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా బిఎల్ఎ లు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో సర్ కార్యక్రమం అమలులో యాదాద్రిభువనగిరి జిల్లా మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. అలాగే ఓట్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ సర్ కోఆర్డినేటర్ మువ్వ విజయ్ బాబు, ఈఆర్వో లెవల్ కోఆర్డినేటర్ చామల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, బిఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**సికింద్రాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా (బీవీఎం) రాష్ట్ర అధ్యక్షుడు భూంపల్లి రవితేజ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించడంలో జాప్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థుల విద్యాభవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సుమారు 14 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా విద్యను అభ్యసిస్తున్నారని, దాదాపు రూ.10 వేల కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం యాజమాన్యాలకు బకాయిలు చెల్లించకపోవడం, విద్యార్థులు కూడా ఫీజులు భరించలేని పరిస్థితి నెలకొనడంతో అనేక మంది చదువును మధ్యలోనే మానేయాల్సి వస్తోందని పేర్కొన్నారు.

**విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం..**

పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరవ-ువుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తోందని, తెలంగాణ సాధన లక్ష్యాలకు ఇది విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిల విడుదలలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే రానున్న రోజుల్లో పాఠశాల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ విద్యార్థి మోర్చా నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీవీఎం మహిళా నాయకురాలు సరస్వతి, నాయకులు ప్రవీణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ షెడ్ నిర్మాణాలకు మున్సిపల్ అధికారుల అండ...






ధన బలం అంగ బలానికి రాజకీయ బలం తోడైతే మేం ఏదైనా చేయగలమని ధీమాతో అక్రమ షెడ్ నిర్మాణాలకు పాల్పడుతున్నారు. బాధ్యతగల పౌరునిగా వ్యవహరించవలసిన నాయకులు తమ స్వార్థానికి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతూ మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారనడానికి ఈ అక్రమ షెడ్డు నిర్మాణం ఒక నిదర్శనం. ప్రజలను సక్రమ మార్గంలో నడపవలసిన నాయకులు అధికారులు తమ ధన దాహానికి నిబంధనలను తుంగలోతొక్కుతూ,నిర్మాణ అనుమతులను నీరుగారుస్తున్నారని, భావితరాలకు బాసటగా వీటిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని గమనించాలి.

**మేడిపల్లి,ఫ్లాష్ఇండియా ప్రతినిధి :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్ వరంగల్ హైవే ఉప్పల్ డిపో ఎదురుగా అక్రమ షెడ్ నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణం చట్టబద్ధమైన అనుమతులతో జరుగుతోందా, లేక నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారా అనే అంశంపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, వరంగల్ హైవే అక్రమ షెడ్ నిర్మాణం బహిరంగంగానే కొనసాగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ యంత్రాంగం ఇప్పటివరకు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిర్మాణానికి తగిన అనుమతులు ఉన్నాయా లేదా అనే పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఇప్పటికే అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయని, వాటిపై కఠిన చర్యలు లేకపోవడంతో మరిన్ని నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. నిత్యము రద్దీగా ఉండే ప్రధాన రహదారుల్లో నిర్మాణాలు కొనసాగుతుండటంతో ప్రజల భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వెంటనే అక్రమ షెడ్యూలు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సమగ్ర ఇన్-సర్వీస్ ఉపాధ్యాయ శిక్షణ విజయవంతం



**అడవిదేవులపల్లి,ఫ్లాష్ ఇండియా :** అడవిదేవులపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఇన్- సర్వీస్ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమం రెండో రోజు విజయవంతంగా కొనసాగింది. మండలంలోని ఉపాధ్యాయులను రెండు బ్యాచ్‌లుగా (50%-50%) విభజించి శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణలో 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థుల్లో ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి నైపుణ్యాలను పెంపొందించేందుకు అవసరమైన బోధనా పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే విద్యార్థులలో ఉన్న అభ్యాసన లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి,రెమిడీయేషన్ టీచింగ్ ద్వారా సరిదిద్దే విధానాలపై ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. శిక్షణలో భాగంగా మొదటి రోజు తెలుగు సబ్జెక్టుపై ప్రదీప్ సార్ (ఎంపీయుపిఎస్ మొల్కచర్ల) రిసోర్స్ పర్సన్‌గా శిక్షణ అందించారు. రెండో రోజు ఇంగ్లీష్ సబ్జెక్టుపై ఆశాలత (ఎంపీపిఎస్ చింతచెట్టు తండా) రిసోర్స్ పర్సన్‌గా ఉపాధ్యాయులకు బోధనా విధానాలను వివరించారు. మూడో రోజు గణిత సబ్జెక్టుపై చంద్రశేఖర్ (ఎంపీపీ ఎస్ చిట్యాల) రిసోర్స్ పర్సన్‌గా శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అడవిదేవులపల్లి మండల విద్యాధికారి వరలక్ష్మి కోర్సు డైరెక్టర్గా వ్యవహరిస్తూ, శిక్షణను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా ప్రమాణాలు మరింత మెరుగుపడి,విద్యార్థుల అభ్యాస ఫలితాలు పెరుగుతాయని వారు తెలిపారు.



# అప్పుడే ఒక వికెట్ డౌన్!

టీమిండియా సహాయ సిబ్బందిలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. భారత జట్టు ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కాంట్రాక్టును బీసీసీఐ మరోసారి పొడిగించే అవకాశాలు లేవని సమాచారం. ఇంగ్లండ్‌తో జరిగిన వైట్‌బాల్ సిరీస్ అనంతరం జింబాబ్వే పర్యటనకు వెళ్లే భారత జట్టుతో ఆయన ప్రయాణించలేదని తెలుస్తోంది. ఇటీవల కాలంలో భారత జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలు గణనీయంగా పడిపోవడంతో ఫీల్డింగ్ విభాగంలో కొత్త మార్పులు తీసుకురావాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం.మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ హయాంలో భారత జట్టు ఫీల్డింగ్ కోచ్‌గా టీ దిలీప్ బాధ్యతలు చేపట్టాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లతో సన్నిహితంగా మెలుగుతూ మంచి గుర్తింపు సంపాదించాడు. ప్రతి మ్యాచ్ అనంతరం అత్యుత్తమ ఫీల్డర్‌కు 'బెస్ట్ ఫీల్డర్ మెడల్' అందించే ప్రత్యేక సంప్రదాయాన్ని కూడా ఆయనే ప్రారంభించాడు. 2024 టీ20 ప్రపంచ కప్ విజయం తర్వాత ద్రవిడ్ సహా విక్రమ్ రాథోడ్, పరాస్ మాంబ్రే తమ పదవుల నుంచి తప్పుకున్నప్పటికీ.. దిలీప్ మాత్రం కొనసాగాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఆయనకు మరో ఏడాది కాంట్రాక్ట్ ఇచ్చిన బీసీసీఐ.. ఇప్పుడు మళ్లీ పొడిగించే అవకాశం లేదని సమాచారం.టీ దిలీప్ కాంట్రాక్ట్ గడువు ముగిసిపోయిందని క్రీడా జర్నలిస్ట్ రోహిత్ జుగ్లాన్ పేర్కొన్నాడు. జింబాబ్వే పర్యటనకు ఆయన భారత జట్టుతో వెళ్లడం లేదని, మరోసారి కాంట్రాక్ట్ పొడిగించే అవకాశాలు దాదాపు లేవని రాసుకొచ్చాడు. గత కొంతకాలంగా టీమిండియా ఫీల్డింగ్ తీవ్ర విమర్శలకు గురవుతోంది. 2026 టీ20 ప్రపంచ కప్‌ను గెలిచినప్పటికీ టోర్నీలో భారత్ ఏకంగా 15 క్యాచ్‌లు జారవిడిచింది. టోర్నీలో మనోళ్లే అత్యధిక క్యాచ్‌లు డ్రాప్ చేశారు. అంతేకాదు భారత జట్టు క్యాచ్‌ల సక్సెస్ రేట్ 72 శాతం మాత్రమే నమోదైంది. ఇది కూడా టోర్నీలోనే అత్యల్పం. ఈ సమస్యలు 2025 ఆసియా కప్ నుంచే ప్రారంభమై.. ఇంగ్లండ్ పర్యటనలో కూడా కొనసాగాయి.ఇంగ్లండ్ పర్యటన అనంతరం భారత జట్టు మూడు టీ20ల సిరీస్ కోసం జింబాబ్వేకు చేరుకుంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు విశ్రాంతి ఇవ్వడంతో ఈ పర్యటనలో వీవీఎస్ లక్ష్మణ్ తాత్కాలిక ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వహించనున్నాడు. శ్రేయస్ అయ్యర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించగా.. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ గాయం నుంచి కోలుకుని పునరాగమనం చేశాడు. అశోక్ శర్మ, యశ్ ఠాకూర్‌లకు తొలిసారి భారత జట్టులో చోటు దక్కింది. జూలై 23, 25, 26 తేదీల్లో హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగే మూడు టీ20లు జరగనున్నాయి.

# అందుకే రిటైర్ కాలేదు.. మరి ఎప్పుడు?



ఇంగ్లండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా సీనియర్ ఓపెనర్ రోహిత్ శర్మ అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఇటీవల హిట్‌మ్యాన్ ఫామ్, భవిష్యత్తుపై విమర్శలు, రిటైర్మెంట్ ఊహాగానాల మధ్య 110 బంతుల్లో 138 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విమర్శకులకు తన బ్యాట్ ద్వారానే సమాధానం ఇచ్చాడు. లార్డ్స్ వన్డే అనంతరం రోహిత్ వీడ్కోలు అని వచ్చిన వార్తలు అన్ని వట్టివే అని తేలిపోయింది. రోహిత్ చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ తాజాగా స్పందిస్తూ హిట్‌మ్యాన్ ఎందుకు ఇంకా రిటైర్మెంట్ గురించి ఆలోచించడం లేదో వెల్లడించారు.

**రెండు రోజుల ముందే మాట్లాడా:**

దినేశ్ లాడ్ పిటీఐతో మాట్లాడుతూ... 'లార్డ్స్ వన్డేకు రెండు రోజుల ముందే రోహిత్ శర్మతో నేను మాట్లాడాను. 2027 వన్డే ప్రపంచ కప్‌లో నువ్ ఆడితే చూడాలనుకుంటున్నా అని చెప్పాను. తప్పకుండా ఆడుతా అని నాతో అన్నాడు. మెగా టోర్నీలో భారత జట్టులో హిట్‌మ్యాన్ ఉంటాడనే నమ్మకం నాకు ఉంది. లార్డ్స్‌లో ఆడిన ఇన్నింగ్స్‌తో రోహిత్ తన సామర్థ్యం ఏమిటో మరోసారి ప్రపంచానికి చూపించాడు. లార్డ్స్ మైదానంలో అతడు అద్భుతంగా ఆడాడు. నాకు చాలా సంతోషంగా ఉంది' అని చెప్పారు.

**జట్టు కోసం చాలా కష్టపడతాడు:**


రోహిత్ శర్మ రిటైర్ కావాల్సిన సమయం వచ్చిందని, ఇక యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని చాలా మంది విమర్శించినా హిట్‌మ్యాన్ ఎప్పుడూ వాటిని పట్టించుకోలేదు అని దినేశ్ లాడ్ చెప్పారు. 'రోహిత్ ప్రతిభపై నాకు ఎప్పుడూ నమ్మకం ఉంటుంది. లార్డ్స్‌లో అతను ఒత్తిడిని ఎలా ఎదుర్కొన్నాడో, ఇన్నింగ్స్‌ను ఎంత అద్భుతంగా నిర్మించాడో చూస్తే.. అతడి అనుభవం, నైపుణ్యం, మానసిక దృఢత్వం అర్థమవుతాయి. విమర్శకులకు తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు. విమర్శలు ఎప్పుడూ ఉంటాయి. కానీ అవి రోహిత్‌ను ఏమాత్రం ప్రభావితం చేయవు. అతని దృష్టంతా జట్టు విజయంపైనే ఉంటుంది. జట్టు కోసం చాలా కష్టపడతాడు' అని వివరించారు.

**రోహిత్ మనసులో రెండు గాయాలు:**

'రోహిత్ శర్మ ఇంకా వన్డే క్రికెట్ కొనసాగించాలనుకోవడానికి ఒక బలమైన కారణం ఉంది. 2011 ప్రపంచ కప్ విజేత జట్టులో చోటు దక్కకపోవడం ఇప్పటికీ రోహిత్‌ను బాధిస్తోంది. 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓడిపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఈ రెండు సంఘటనలు రోహిత్ మనసులో బలంగా ముద్రపడ్డాయి. అప్పటి నుంచి భారత్‌కు వన్డే ప్రపంచ కప్‌ను అందించడమే అతడి లక్ష్యంగా మారింది' అని దినేశ్ లాడ్ వెల్లడించారు.

**ప్రపంచ కప్ గెలిచే వరకు రిటైర్మెంట్ లేదు:**

'రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి ఐసీసీ ట్రోఫీలు గెలిచాడు. ఇంకా వన్డే ప్రపంచ కప్ మాత్రమే మిగిలి ఉంది. భారత్ 2027 వన్డే ప్రపంచ కప్ గెలవాలంటే రోహిత్ శర్మ జట్టులో తప్పనిసరిగా ఉండాలి. అతనిలో ఇంకా పరుగుల దాహం అలానే ఉంది. మ్యాచ్‌ను ఒంటిచేత్తో మలిచే సామర్థ్యం ఉంది. అందుకే వన్డే ప్రపంచ కప్ గెలిచే వరకు రోహిత్ రిటైర్మెంట్ గురించి ఆలోచించే అవకాశం లేదు' అని దినేశ్ లాడ్ స్పష్టం చేశారు.



# ఫైనల్‌లో గొడవ.. అర్జెంటీనా ప్లేయర్ల ఫ్యామిలీలు అరెస్ట్!

ఫిఫా వరల్డ్ కప్ విజేతగా స్పెయిన్ నిలిచింది. జులై 20వ తేదీన జరిగిన ఫైనల్ మ్యాచ్ లో అర్జెంటీనాను ఓడించి.. రెండోసారి టైటిల్ దక్కించుకుంది స్పెయిన్. అయితే, ఈ ఫైనల్ పూర్తయిన తర్వాత గ్రౌండ్ లో చిన్నపాటి గొడవ జరిగింది. ప్లేయర్ల మధ్య తోపులాట కూడా చోటు చేసుకుంది. ఈ వివాదం నేపథ్యంలో తాజాగా అర్జెంటీనా ప్లేయర్ల కుటుంబ సభ్యులను అమెరికా పోలీసులు అరెస్టు చేశారు.అర్జెంటీనా ఆటగాడు లియాండ్రో.. స్పెయిన్ ఆటగాళ్లు గార్సియా, గవిపై దాడికి దిగాడు. ఈ ఘర్షణ స్టాండ్స్ లోని అర్జెంటీనా ప్లేయర్ల కుటుంబ సభ్యులు ఉన్న చోటుకు వ్యాపించింది. ఈ క్రమంలో ఇందుకు బాధ్యులైన దాదాపు 15 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో అర్జెంటీనా ప్లేయర్ల కుటుంబ సభ్యులు కూడా ఉన్నారని అంటున్నారు. దీనిపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆ ఐపీఎల్ ఆటగాడిని వెంటనే అరెస్ట్ చేయండి..




ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు అభిషేక్ పోరెల్ కు ఊహించని షాక్ తగిలింది. ఓ యువతి రేప్ కేసులో అభిషేక్ పోరెల్ ను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది కలకత్తా హైకోర్టు. బాధితురాలి ప్రైవసీని కాపాడేందుకు పోరెల్ ఎలక్ట్రానిక్ డివైజ్ లను కూడా సీజ్ చేయాలని కీలక సూచనలు చేసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి... లైంగికంగా లొంగదీసుకున్నాడని ఇటీవల కాలంలోనే అభిషేక్ పోరెల్ పైన బాధిత యువతి కేసు పెట్టింది. కర్ణాటకలోని మాగ్రా పోలీస్ స్టేషన్ లో ఈ కేసు పెట్టారు. అయితే ఈ కేసు పై న్యూస్ రాగానే వెంటనే స్పందించిన అభిషేక్, తెలివిగా తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఆ యువతి చేసిన ఆరోపణలను ఖండించాడు. అయితే ఇదే కేసులో అభిషేక్ పోరెల్ ను అరెస్టు చేయాలని కలకత్తా హైకోర్టు ఆదేశాలు ఇవ్వడం గమనార్హం.

# బిజినెస్




## ఆరంభ లాభాలు ఆవిరి..

అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సోమవారం నష్టాలు చవిచూసిన సూచీలు మంగళవారం కూడా అదే బాటలో సాగుతున్నాయి. మంగళవారం ఉదయం కాసేపు లాభాల్లో కదలాడిన సూచీలు తిరిగి నష్టాల బాట పట్టాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 96.33గా ఉంది. సోమవారం అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్న బ్యాంకింగ్ సెక్టార్ మంగళవారం లాభాల్లో కొనసాగుతోంది. గత సెషన్ ముగింపు (77,708)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి వచ్చింది. తిరిగి నష్టాల బాట పట్టింది. ఉదయం 9:45 గంటల సమయంలో సెన్సెక్స్ 104 పాయింట్ల నష్టంతో 77,604 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 18 పాయింట్ల నష్టంతో 24,220 వద్ద కదలాడుతోంది.సెన్సెక్స్, నిఫ్టీలో ఎక్సైడ్ ఇండస్ట్రీస్, మణప్పురం ఫైనాన్స్, ఎన్‌హెచ్‌పీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, నవుమా వెల్త్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి. డిక్సన్ టెక్నాలజీస్, సుప్రీమ్ ఇండస్ట్రీస్, కల్యాణ్ జువెల్లర్స్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 31 పాయింట్ల లాభంతో ఉంది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 135 పాయింట్ల లాభంతో ఉంది.

# మళ్లీ పెరిగిన పసిడి..



బంగారం, వెండి ధరలు కొనుగోలుదారులపై భారం మోపాయి. వరుసగా రెండోరోజు బంగారం ధర పెరగ్గా.. వెండి కూడా పసిడికి పోటీగా పరుగు పెట్టింది. మంగళవారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.760 పెరిగి రూ.1,44,220కి చేరింది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.700 పెరిగి రూ.1,32,200కి చేరింది. బంగారం మాదిరిగానే వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండిపై రూ.5000 పెరగగా.. ప్రస్తుత ధర రూ.2,40,000గా ఉంది. పెరిగిన ధరలపై జీఎస్టీ, మేకింగ్ ఛార్జీలు అదనంగా ఉంటాయి. అలాగే తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతాలను బట్టి ఈ ధరల్లో మార్పులుండే అవకాశం ఉంది. ఆషాఢం, పైగా శూన్య మాసం కావడంతో పెళ్లిళ్లు, శుభకార్యాలు కూడా లేకపోయినా.. బంగారంపై పెరుగుతున్న పెట్టుబడుల కారణంగా దానికి డిమాండ్ పెరుగుతోందని, ఫలితంగా ధర కూడా మారుతుందని నిపుణులు చెప్తున్నారు.

# సీడీఎస్ఎల్‌పై సెబీ రూ. కోటి జరిమానా



దేశీయ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల షేర్లను భద్రపరిచే ప్రముఖ డిపాజిటరీ సంస్థ 'సీడీఎస్ఎల్'పై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ భారీ జరిమానా విధించింది. 2022, నవంబర్‌లో జరిగిన మాల్‌వేర్ (సైబర్) దాడి, అంతకుముందు సంస్థ పాటించిన సైబర్ సెక్యూరిటీ లోపాల కారణంగా సంస్థపై రూ. కోటి జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ దాడి కారణంగా షేర్ల సెటిల్‌మెంట్ ప్రక్రియ 46 గంటల పాటు, ఒక డిపాజిటరీ నుండి మరో డిపాజిటరీకి జరిగే బదిలీలు ఏకంగా 54.5 గంటల పాటు నిలిచిపోయాయి. ఈ సుదీర్ఘ అంతరాయం మొత్తం సెక్యూరిటీల మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపిందని సెబీ పేర్కొంది. నిబంధనలను బేఖాతరు చేయడం, అమలు చేయాల్సిన భద్రతా ఆదేశాలను పక్కనపెట్టడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, ఇది ముందే ఊహించదగినదేనని సెబీ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సెబీ దర్యాప్తులో సీడీఎస్ఎల్ తీవ్రమైన అండర్‌గ్రౌండ్ భద్రతా లోపాలు బయటపడ్డాయి. హ్యాకర్లు 2021, నవంబర్‌లోనే సీడీఎస్ఎల్ సర్వర్లలోకి చొరబడగా.. సంస్థ దాన్ని ఏడాది తర్వాత గానీ గుర్తించలేకపోయింది. దీనికి తోడు, 2021లో క్రియేట్ చేసిన ఒక ముఖ్యమైన అడ్మిన్ అకౌంట్‌కు అసలు పాస్‌వర్డ్ ఎక్స్‌పైరీ డేట్ లేకుండా సెట్ చేయడం, తప్పు పాస్‌వర్డ్ కొడితే అకౌంట్ లాక్ అయ్యే 'లాకౌట్ పరిమితి' నిబంధనలను మాల్‌వేర్ దాడి జరిగే వరకు సడలించి వదిలేయడం వంటి తీవ్ర నిర్లక్ష్యాలు వెలుగుచూశాయి.

# 100 శాతం పెట్రోల్ పొందొచ్చు




ఈ20 పెట్రోల్ గురించి సోషల్ మీడియాలో రకరకాల ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. 100 శాతం స్వచ్ఛమైన పెట్రోల్ మాత్రమే కావాలనుకునే వారు, ఎక్కువ ధర చెల్లించి దానిని కొనుగోలు చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ఈ20 ఇంధనం అందుబాటులోకి వచ్చిన తర్వాత వేరే ప్రత్యామ్నాయాలు సాధ్యం కాదని, అయితే ఇథనాల్ లేని పెట్రోల్ కోరుకునే వారి కోసం ప్రీమియం ధరలో అది లభిస్తుందని చెప్పారు. ఇథనాల్ కలపడం వల్ల వాహనాలు పాడవుతాయనే వార్తల్లో నిజం లేదని, ఇప్పటివరకు ఎలాంటి సమస్యలు రాలేదని ఆయన స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో వస్తున్న పుకార్ల వల్ల వాహనదారుల్లో ఉన్న ఆందోళనలను తొలగించడానికి ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో ఇంధన నాణ్యత తనిఖీలను మరింత ముమ్మరం చేశాయి. ఇంధన నాణ్యతపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే నేరుగా బంకుల్లో లేదా కస్టమర్ కేర్‌లో నమోదు చేయాలని, సోషల్ మీడియా పోస్టులను నమ్మవద్దని చమురు సంస్థలు కోరాయి.మరోవైపు.. ఐఐటీ కాన్పూర్ పరిశోధకులు కూడాఈ20 ఇంధనంపై కీలక విషయాలను వెల్లడించారు. ఈ20 పెట్రోల్ వల్ల వాహనాల ఇంజన్లకు ఎలాంటి నష్టం వాటిల్లదని, తుప్పు పట్టడం లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తుతాయనడానికి ఎలాంటి ఆధారాలు లేవని ఐఐటీ కాన్పూర్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పరిశోధకుడు ధృవ రాజ్ కర్ణా స్పష్టం చేశారు. విస్తృత పరిశోధనల తర్వాతే ఈ విషయాన్ని నిర్ధారించినట్లు ఆయన తెలిపారు.అలాగే.. చాలా మంది భయపడుతున్నట్లుగా ఈ20 పెట్రోల్ వల్ల వాహనాల మైలేజీలో ఎలాంటి పెద్ద మార్పులు లేదా తగ్గుదల కనిపించలేదని పేర్కొన్నారు. నిజానికి మైలేజీ అనేది ఇంధనం కంటే కూడా వాహనం నడిపే విధానం, రోడ్ల పరిస్థితి, వాహనం యొక్క సకాలంలో మెయింటెనెన్స్ (రహదారి రక్షణ)పైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుందని వివరించారు. ఇప్పటివరకు జరిపిన అన్ని పరీక్షల్లో ఇంజన్ మన్నికపై గానీ, వాహన వేగంపై గానీ ఈ20 ఇంధనం వల్ల ఎలాంటి ప్రతికూల ప్రభావం పడలేదని పరిశోధకులు తేల్చి చెప్పారు. కాబట్టి వాహనదారులు ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని స్పష్టమవుతోంది.



# ఎన్టీఆర్‌కు జోడీగా బీటౌన్ బ్యూటీ!

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ భారీ ప్రాజెక్టు రాబోతున్న విషయం తెలిసిందే. ఫ్యాన్స్ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్న ఈ కలయికపై ఇటీవల అఫీషియల్ అప్డేట్ ఇస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సైతం విడుదల చేశారు మేకర్స్. 'శివుడి కుమారుడు.. పార్వతీదేవికి గర్వకారణం.. దేవ సేనాని' అంటూ విడుదల చేసిన ఈ పోస్టర్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో భారీ హైప్ క్రియేట్ అయ్యింది. దీంతో ఈ ప్రాజెక్టుకు సంబంధించి నిత్యం ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా ఇందులో హీరోయిన్ ఫిక్స్ అయినట్లు పలు పోస్టులు దర్శనమిచ్చాయి. యంగ్ టైగర్ ఎన్టీఆర్ – త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న 'గాడ్ ఆఫ్ వార్' సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ పేరు బలంగా వినిపిస్తోందని టాక్. ఇప్పటికే కథ చర్చలు కూడా జరిపినట్లు సమాచారం. అయితే.. ఇప్పటివరకు ఎన్టీఆర్, కియారా కలిసి నటించకపోవడంతో ఈ కాంబినేషన్‌పై ఆసక్తి పెరిగింది. త్రివిక్రమ్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉండటంతో, కియారా ఎంపికపై అభిమానుల్లో మరింత క్యూరియాసిటీ నెలకొంది. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా.. ఈ ప్రాజెక్టుకు 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది.

# వివాదానికి చెక్ పెట్టిన కిరణ్ అబ్బవరం



'అబ్సెషన్' అనేది ఒక గ్లోబల్ స్థాయి సినిమా అని, ఎంతో గొప్ప ప్రమాణాలతో తెరకెక్కిన ఆ చిత్రాన్ని తన సొంత ప్రాజెక్ట్ అయిన 'కె రాంప్' తో పోల్చే ఉద్దేశం, ఆలోచన తనకు అస్సలు లేవని స్పష్టం చేశారు. 'అబ్సెషన్' సినిమా స్థాయి వేరని, దాన్ని తాను ఎంతగానో గౌరవిస్తానని చెప్పారు. తాను మాట్లాడిన పూర్తి విషయాన్ని పక్కన పెట్టి.. కేవలం కొన్ని మాటలను మాత్రమే సందర్భం నుంచి వేరు చేసి , సోషల్ మీడియాలో నెగెటివ్‌గా ప్రచారం చేయడం తనను ఎంతగానో బాధించిందని కిరణ్ అబ్బవరం ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చిన్న విషయాలను కావాలనే పెద్దవి చేస్తూ, అనవసరమైన వివాదాలు సృష్టించడం మరియు నటీనటులపై నెగెటివిటీని ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ వివాదానికి ఇంతటితో ముగింపు పలకాలని, ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కిరణ్ స్పష్టం చేశారు.







# ఎట్టకేలకు ల్యాబ్ నుండి...

కోలీవుడ్‌లో కొన్ని రోజుల నుండి ల్యాబ్‌లో మగ్గిపోతున్న సినిమాలన్నీ ఒక్కొక్కటిగా రిలీజ్ డేట్స్ లాక్ చేసుకుంటున్నాయి. ఎన్నో కారణాలతో రిలీజ్‌కు నోచుకోని మూవీస్ థియేటర్స్ బాట పడుతున్నాయి. వాటిలో ముందుగా వస్తున్న చిత్రం జననాయగన్. దళపతి విజయ్ చివరి సినిమాగా చెప్పుకుంటోన్న జన నాయగన్ ఈ ఏడాది సంక్రాంతి కానుకగా రావాల్సి ఉండగా సెన్సార్ ఇష్యూతో వాయిదాలు అవుతూ ఇప్పుడు సాల్వై జులై 23న ప్రేక్షకుల ముందకు రాబోతుంది. అలాగే విజయ్ సేతుపతి– మిస్కిన్ కాంబోలో తెరకెక్కుతోన్న ట్రైన్ మూవీ కూడా త్వరలోనే రిలీజ్ కాబోతుంది. రీసెంట్లీ మూవీ ఆడియో లాంచ్ ఈవెంట్ నిర్వహించింది మూవీ టీం, ఆగస్టులో విడుదలయ్యే ఛాన్సెస్ కనిపిస్తున్నాయి.సూరీ, నివిన్ పౌలీ, అంజలి నటించిన యుజు కాదల్ యుజు మలై మూవీకి కూడా చాన్నాళ్లుగా మోక్షం దక్కడం లేదు. 2021లో మొదలైన ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో కంప్లీటైంది. రెండేళ్ల క్రితమే రొట్టర్ డ్యామ్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించారు కూడా. అప్పటి నుండి ల్యాబ్‌లోనే మగ్గిపోతూనే ఉన్న ఈ మూవీకి ఎట్టకేలకు విముక్తి లభించింది. అక్టోబర్ 1న మూవీ థియేటర్స్‌లో సందడి చేయబోతుంది. ఈ సినిమాలన్నీ వస్తున్నాయి కానీ విక్రమ్– గౌతమ్ వాసు దేవ్ మీనన్ కాంబోలో తెరకెక్కిన ధ్రువ నక్షత్రం చిత్రం మాత్రం విడుదలకు నోచుకోవడం లేదు. ఫైనాన్షియల్ ఇష్యూస్, న్యాయపరమైన చిక్కులు ఇంకా వీడినట్లు లేవు. అసలు వస్తుందో రాదో కూడా డౌటే. చూడాలి ధ్రువ నక్షత్రానికి మరీ మోక్షం దక్కేదెప్పుడో.

# హాలీవుడ్‌ను చూసి నేర్చుకోండి..




అక్కినేని అఖిల్ మూడేళ్ల గ్యాప్ తర్వాత వచ్చిన యాక్షన్ మూవీ 'లెనిన్'. మురళి కిషోరు అబ్బూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఫస్ట్ డే నుంచి బాక్సాఫీసు వద్ద సూపర్ హిట్ టాక్‌ను దక్కించుకుంటోంది. మొదటి రోజు నుంచే భారీ కలెక్షన్స్ రాబడుతూ దూసుకెళ్తోంది. ఏజెంట్' పరాజయం తర్వాత అఖిల్‌కు ఈ రేంజ్ హిట్ రావడంతో అక్కినేని అభిమానులు పండగ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున పాల్గొని టాలీవుడ్ చిత్రాల విడుదల తేదీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హాలీవుడ్ చిత్రం 'ఒడిస్సీ' ఏడాది ముందే డేట్ ప్రకటించి సరిగ్గా అదే తేదీకి వచ్చిందని, కానీ మన దగ్గర రిలీజ్ డేట్స్ ఇచ్చినా సమయానికి సినిమాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.'లెనిన్' విషయంలోనూ ఇదే జరిగిందని, తాను జూన్ 26న విడుదల తేదీ ప్రకటించినప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యం కావడంతో వాయిదా వేయాల్సి వచ్చిందని తెలిపారు. గతంలో 'నిన్నే పెళ్లాడతా', 'అన్నమయ్య' చిత్రాల కాపీలను నెల రోజుల ముందే చూసేవాళ్లమని, ఇప్పుడు ఎందుకు అలా చేయలేకపోతున్నామని ప్రశ్నించారు. ఒకప్పుడు తన 'నిన్నే పెళ్లాడతా', 'అన్నమయ్య' సినిమాల టైమ్‌లో.. రిలీజ్‌కు నెల రోజుల ముందే పూర్తి సినిమా రెడీగా ఉండేదని గుర్తుచేసుకున్నారు. "ఇప్పుడు ఎందుకు అలా ప్లాన్ చేసుకోలేకపోతున్నాం? సినిమా బాగుండాలన్నా, అందరూ ప్రశాంతంగా పనిచేయాలన్నా రిలీజ్‌కు కనీసం రెండు వారాల ముందే పనులన్నీ పూర్తి చేసి ఫైనల్ కాపీ రెడీగా ఉంచాలి" అని నాగార్జున కోరారు. ఇది కేవలం వేరే వాళ్ల కోసం మాత్రమే కాదని, తనతో సహా ఇండస్ట్రీలోని దర్శకులు, నిర్మాతలు అందరూ ఆలోచించుకోవాల్సిన విషయమని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి.

# టాక్సిక్ నుంచి మరో సర్‌ప్రైజ్..




మొదటి పాట 'తబాహి' వీడియో సాంగ్ వైరల్ అవ్వడంతో పాటు బోల్డ్ నెస్ ఎక్కువ ఉందని ట్రోల్స్‌ను కూడా ఎదుర్కొంది. ఈ సాంగ్‌లో యష్, కియారా అద్వానీల మధ్య ఉన్న రొమాంటిక్ సీన్స్ అందరినీ ఆశ్చర్యపరిచాయి. అయితే.. ఈ పాటతోనే బోల్డ్ అండ్ రొమాన్స్‌ను పరిచయం చేసిన టీమ్.. ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్డేట్‌తో మరింత హైప్ పెంచారు. ఈ మేరకు ఓ బోల్డ్ పోస్టర్‌ను బ్లర్‌గా షేర్ చేస్తూ.. 'త్వరలోనే మీకు తెలుస్తుంది.. కానీ మనసు ఆగదు.. అది తనదైన రాగాన్ని మిమ్మల్ని పాడేలా చేస్తుంది.. జులై 21న ఉదయం 11:33 గంటలకు రాబోతున్నది వేచి ఉండండి' అంటూ తెలిపారు. అయితే.. ఈ సాంగ్ 'రాకింగ్ స్టార్' యష్, అండ్ తారా సుతారియా మధ్య ఉండనుందని తెలుస్తుండగా.. వీరిద్దరి రొమాన్స్ ఏ రేంజ్‌లో ఉంటుందో అని క్యూరియాసిటీ వ్యక్తం చేస్తున్నారు నెటిజన్లు. కాగా.. ఈసినిమా ఆగస్టు 26న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతున్నది.

# స్క్రీన్ చిరిగిపోవాల్సిందే



విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'రౌడీ జనార్ధన' అనే పవర్‌ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా కనిపించనుండగా, రవి కిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రిస్టో జేవియర్, విశాల్ మిశ్రా సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాని ప్రకారం, ఈ సినిమాలోని ప్రీ–క్లైమాక్స్, క్లైమాక్స్ ఎపిసోడ్లు ప్రేక్షకులను ఉర్రూతలూగించే స్థాయిలో ఉండబోతున్నాయట. ముఖ్యంగా అప్పటివరకు సాగిన సినిమా ప్రభావం మొత్తం ప్రీ–క్లైమాక్స్ నుంచి మరో స్థాయికి చేరుకుని, క్లైమాక్స్ వరకు పీక్ లెవల్‌లో కొనసాగుతుందని టాక్ వినిపిస్తోంది. అదే నిజమైతే ఈ సినిమా సూపర్ సాలిడ్ విజయాన్ని అందుకోవడం ఖాయమని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మరి ఈ చిత్రంతో విజయ్ దేవరకొండ ఎలాంటి విజయాన్ని సొంతం చేసుకుంటాడో చూడాలి.




# నాలుగేళ్ల నిరీక్షణకు తెర..



ఇటీవల 'డెకాయిట్' చిత్రంతో ప్రేక్షకులను అలరించిన మృణాల్ ఇప్పుడు ఓ సస్పెన్స్ థ్రిల్లర్‌తో అభిమానులకు సరికొత్త అనుభూతిని ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. మృణాల్ ఠాకూర్, హ్యూమా ఖురేషి ప్రధాన పాత్రల్లో నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ 'పూజా మేరీ జాన్' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. దాదాపు నాలుగేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 సొంతం చేసుకుంది. తమ రాబోయే కొత్త కంటెంట్ లిస్ట్‌లో ఈ సినిమాను అధికారికంగా చేర్చినట్లు జీ5 ప్రకటించింది. అయితే, దీని స్ట్రీమింగ్ డేట్‌ను మాత్రం సస్పెన్స్‌లో ఉంచారు. నిజానికి, ఈ సినిమాను మొదట 'జియో సినిమా'లో డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ, జియో సినిమా డిస్నీ హాట్‌స్టార్ విలీనం తర్వాత ఈ సినిమా విడుదల ప్లాన్స్ అన్నీ నిలిచిపోయాయి. 2022 చివరకే షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయినప్పటికీ.. నాలుగేళ్ల పాటు విడుదలకు నోచుకోని ఈ మూవీ విడుదల కాబోతుంది.నవజ్యోత్ గులాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీని దినేష్ విజన్ మ్యాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించగా.. ఇందులో విక్రమ్ సింగ్ చౌహాన్, విజయ్ రాజ్ కీలక పాత్రలు నటించారు. ఈ సినిమా కథ విషయానికొస్తే.. పూజా అనే ఒక సాదాసీదా అమ్మాయి చుట్టూ తిరుగుతుందని టాక్. ఈమె జీవితంలోకి ఒక అపరిచిత వ్యక్తి ప్రవేశిస్తాడు. అతను పూజాను పిచ్చిగా ప్రేమిస్తూ, ఆమె ప్రతి కదలికను గమనిస్తూ ఉంటాడు. డిజిటల్ యుగంలో ఒక అమ్మాయిని ఎలా ట్రాక్ చేయవచ్చో, సోషల్ మీడియా ద్వారా ఆమె వ్యక్తిగత జీవితంలోకి ఎలా చొరబడవచ్చో ఈ సినిమాలో చూపించబోతున్నారట. పూజాను ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఇంటర్నెట్ ద్వారా తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేస్తూ ఉంటాడని తెలుస్తోంది. ఈ డిజిటల్ వేధింపుల వల్ల పూజా జీవితం ఎలా నరకంగా మారింది? ఆ అజ్ఞాత వ్యక్తి నుండి తనను తాను కాపాడుకోవడానికి ఆమె ఎలాంటి పోరాటం చేసింది? అనేదే అసలు కథ.

Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**